మహా చందనాది తైలము,
తలనొప్పి, శిరశ్శూల, కండ్లఎరుపు
మరియు మెదడకు చల్లదనము నిచ్చును
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

ఆంధ్రపత్రిక.

316773

ఉన్మాదమునకు
చాటపట్టియు, సి. రాయి, ఎల్. ఎం. ఎస్. గారి
ఏర్పాటు పరచిన
"రాయ ఏర్పాట్లు"
S. C. ROY & CO.
Man of Science & Chemists
Calcutta.

The Andhra Patrika, Madras, { Regd No. 1118. Vol. 34 No. 3 THURSDAY 3rd APRIL 1947 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao

వైస్రాయితో జరుపుతూఉన్న సంభాషణలగురించి గాంధిజీ ప్రకటన

ప్రార్థనసభలో మహాత్ముని ఉపన్యాసం

అధికారదత్తత కార్యక్రమంలో మౌంటుబాటెన్‌కు తోడ్పడాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: తానే భారతదేశపు ఆఖరు రాజప్రతినిధి నని లార్డు మౌంట్ బాటెన్ తనకు చెప్పినట్లు గాంధీజీ నిన్నటి ప్రార్థనసభలో చెప్పారు. నూతన రాజప్రతినిధితో గాంధీజీ ఇప్పటికి నిన్ననూ, మొన్ననుచేరి దాదాపు అయిదు గంటలు సంభాషించారు. తిరిగి ఈ అపరాహ్ణం మహాత్ముడు మౌంట్ బాటెన్‌ను కలుసుకుంటున్నారు.

వీరు ఏయే విషయములు చర్చించుకూ ఉన్నదీ స్పష్టముగా తెలియదు. గాంధీజీ ఢిల్లీకి బయలుదేరేముందు బీహార్‌లో ఒక ప్రార్థన సభలో మాట్లాడుతూ "పరిస్థితులు ఏ విధముగా వున్నా రాజప్రతినిధి మౌంట్ బాటన్ అధికారస్వీకరణ సందర్భమున చేసిన వాగ్దానమును పాలించి, అన్నమాటకు నిలబడి అధికారమును భారతీయులకు ఇచ్చి వేయవలెను" అని హెచ్చరించియుండెను. నిన్న ఇచట ప్రార్థన సభలో ప్రసంగించుచూ "తానే భారతదేశపు ఆఖరు రాజప్రతినిధిని అని లార్డు మౌంట్ బాటెన్ నాతో అన్నారు. వైస్రాయి అన్న మాటల్లో నాకు పూర్తి విశ్వాసం ఉంది. లార్డు మౌంట్ బాటెన్ నాతో ఇంకా మరికొన్ని విషయాలు చెప్పారు. తాను అసలు ఆదిలో భారతదేశము రాదలచ లేదట. కాని కేవలము సేవాతత్పరతతో అధికారమును బ్రిటిషు ప్రజలనుండి భారత ప్రజల వరంచేయుటకు తాను వచ్చితినని నాతో స్పష్టంగా అన్నారు" అని మహాత్ముడు వెల్లడించెను.

కనుక వీరి సంభాషణలు ప్రధానముగ అధికారదత్త పద్ధతులకు సంబంధించే జరుగుతూ ఉన్నవని ఊహించుచున్నారు. దేశములో ప్రస్తుతము నెలకొనుచున్న అల్లరులు ఇట్టి అధికారదత్తతకు అవరోధములని బ్రిటిషు ప్రభుత్వము భావించిఉన్నది. ఈ అల్లరుల విషయమై కూడా మౌంట్‌బాటెన్ గాంధిజీతో చర్చించిఉంటారు. మహాత్ముడు స్వయముగా నవఖాళీ, బీహారు సంక్షోభముల విచారించివచ్చినందున ఈ సంక్షోభము విషయమున మహాత్ముని అభిప్రాయముల తెలుసుకొన రాజప్రతినిధి ఆత్రముగ ఉండియుండవచ్చును.

గాంధీజీ వైస్రాయితో జరిపిన రెండు రోజుల సంభాషణల ఫలితముగ కొన్ని సమస్యలు ఉత్పన్నమైననీ, గాంధీజీ వాటినిగురించి ఈ ఉదయం కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులతో సంప్రతించెదరనీ, యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నారు.

(2 వ పేజీ చూడుడు)

మౌంట్ బాటెన్ దంపతులతో సంప్రతించడానికి మొన్న సోమవారంనాడు మహాత్ముడు వైస్రాయిభవనానికి వెళ్లినప్పుడు తీసినచిత్రం

కేంద్రకార్యవర్గ సమావేశము

జరూరు, ముఖ్య విషయములపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిలు 1: రేపు ఉదయము కేంద్ర కార్యవర్గ సమావేశము జరుగును. జరూరు, ముఖ్యవిషయములని పండిత జవహర్లాల్ గారు నేడు భారత ఎసెంబ్లీలో వర్ణించిన విషయములను విచారించుటకు ఈ సమావేశము జరుగును. కార్యవర్గ సమావేశము ఉదయము జరుగనుండుటచే భారత ఎసెంబ్లీ ఉ. 11 గంటలకుగాక 12 గంటలకు సమావేశము కావలెనని పండిత నెహ్రూగారు గావించిన సూచనను సభవారంగీకరించిరి.

ఈ కార్యవర్గ సభ మామూలుగా బుధవారం జరుగు కార్యవర్గ సభలకంటె యెక్కువ ముఖ్యమైనదని, యీ సభలో భారత సైన్యముల భవిష్యత్తు విషయమై ప్రభుత్వమువారు విచారించి, ఒక నిర్ణయమునకు వత్తురని ఎసెంబ్లీ లాబీవర్గములవారు భావించుచున్నారు. సైన్యమును జాతీయము చేయు మార్గములు సూచించుటకు నియమింపబడిన కమిటీ నివేదికను, సైన్యం సంఖ్యను ఈ వారం కార్యవర్గమువారు విచారింతురని గతవారము స్టేట్ కౌన్సిలులో రక్షణశాఖ సభ్యుడు బలదేవసింగుగారు చెప్పియుండిరని పాఠకులకు జ్ఞాపకముండును. భారత కార్యదర్శి సర్వీసుల విషయమై గూడ సభవారు చర్చింపవచ్చును. ఇందు విషయమై భారత కార్యదర్శి తన అభిప్రాయములను తాత్కాలిక ప్రభుత్వమువకు తెలియబరిచెనని, ఈ అభిప్రాయములను తాత్కాలిక ప్రభుత్వము చర్చించునని అనధికార వర్గములవారు సూచించిరి. ఈ విషయము అధికారరీత్యా ధృవపడలేదు. (ఆ. ప్రె.)

గాంధి-వైస్రాయి 3-వ సమావేశం

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులతో గోష్ఠి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2: గాంధిజీ ఈ అపరాహ్ణం వైస్రాయి మౌంట్ బాటెన్‌ను మూడవసారి కలుసుకొని మాట్లాడాడు. కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఈసాయంత్రం గాంధిజీని కలుసుకుంటారు. ఆయన వైస్రాయితో తనసంభాషణల వైనాన్ని వీరికి తెలియ జేస్తాడు. రాష్ట్రపతి కృపలానీ, ఆజాద్, శంకరరావుదేవ్, కపుర్థల మహారాజా గారలు ఉదయం మహాత్ముని దర్శించారు.

ఊరేగింపుల, ఉత్సవాల నిషేధాజ్ఞల నుల్లంఘించరాదనిరాష్ట్రపతిహెచ్చరిక

జాతీయవారోత్సవం: ఆచార్యకృపలానీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 ఏప్రిలు 6 వ తేదీన ప్రారంభంకానున్న జాతీయ వారోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రపతి ఆచార్య కృపలానీ నేడీ ప్రకటనచేశాడు.

గడచిన అనేక సంవత్సరాలుగా, మనం ప్రతిఏడూ ఏప్రిల్ 6 వ తేదీ నుంచీ 13 వ తేదీవరకూ జాతీయ వారోత్సవాలు జరుపుకూ వచ్చాము.

1919 వ సంవత్సరం ఏప్రిల్ 6 వ తేదీన దేశంలో ప్రథమ పర్యాయంగా శాసనోల్లంఘన నోద్యమం ఉపక్రమించబడింది; అదేమన స్వాతంత్ర్య యాత్ర ప్రారంభమైనరోజు. ఆనాటినుంచీ దోవలో ఎన్నితుపాకులు పేచినా వెనుదిరగకుండా నాక ప్రశాంతంగా ముందుకు పాగిపోయింది. ఎట్టకేలకు మనం నేడు స్వాతంత్ర్యతీర్థా సమీపించాము.

జాలియన్వాలాబాగ్ దురంతాలు జరిగిందికూడా 1919 వ సంవత్సరము లోనే; ఆ సంవత్సరం 13 వ తేదిన హిందువుల యొక్కయు సిక్కుల యొక్కయూ

(2 వ పేజీ చూడుడు)

"ఏకప్రపంచలక్ష్యమును సాధించండి"

ఆసియాప్రతినిధులకు గాంధిసూచన

ఢిల్లీమహాసభ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ మహాత్ముని ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: "ఏకప్రపంచ సాధనకే మీరు యావన్మందీ కృషిచేయవలెను. ఆప్రపంచము ఏకప్రపంచముకాకున్న జీవించాలనే ఇచ్ఛే నాకు లేదు. ఆకల వాస్తవం అయితే చూడాలనే అపేక్ష మాత్రం నాకు గాఢముగా ఉన్నది. ఆసియాలోని వివిధదేశాలనుండి వచ్చి ఇచట సమావేశమైన మీరు అందరూ ఒకే సంకల్పముతో, ఒకే అభిప్రాయముతో ఇక్కడినుండి మీ దేశములకు తిరిగివెళ్లి, ఆ సంకల్పసిద్ధికై దీక్షగా పనిచేస్తే మీ జీవితకాలములోనే ఆలక్ష్యసిద్ధిని చూడగలరు."

అని గాంధిమహాత్ముడు అఖిల ఆసియామహాసభ సాధారణసమావేశములో ఈ సాయంత్రము హెచ్చరించెను రాజప్రతినిధితో రాజకీయ సంప్రతింపుల సాగింపుటకు గాంధిజీ ఇక్కడికి వచ్చియుండెను. ఈ అవకాశమును పురస్కరించుకొని గాంధిజీ ఈసాయంత్రము మహాసభకు హాజరయ్యెను

గాంధిజీ సభాస్థలికి వచ్చి వేదికపైకి వెళ్లి, ఆసీను లయ్యేవరకూ, ప్రతినిధులు, ప్రేక్షకులు యావన్మందీ గౌరవసూచకంగా లేచి నిలబడిరి. ప్రతినిధులు యావన్మందీ గాంధీజీని వినగోరినందున మహాత్ముడు కొద్దికాలం ఉపన్యసించెను. మహాసభ కధ్యక్షత వహించిన అజర్బైజాన్ ప్రతినిధి యూసఫ్ ప్రతినిధులపక్షమున గాంధీజీకి కృతజ్ఞత తెలిపెను. ఇండోనీసియా రిపబ్లిక్ ప్రధాని డాక్టర్ సూరియార్ కూడా నేటి సమావేశమునకు హాజరైరి. వీరు మహాసభలో రేపు ఉపన్యసించెదరు

పట్టుదలతో, దీక్షగా ఏకప్రపంచ సాధనకు కృషిచేయవలసిందనీ, స్వతంత్ర భారతదేశము తన ప్రాబల్యమును, అధికారమును ఇతర ప్రాంతములపై ఆధిపత్యము సంపాదింప వినియోగింపదనీ గాంధీజీ తెలిపినప్పుడు ప్రతినిధుల కరతాళధ్వనులు మిన్నుముట్టెను.

గాంధీజీ సభనుండి తిరిగి వెళ్లిపోవుటకు పూర్వము వివిధ ప్రతినిధివర్గముల నాయకులు గాంధిజీవద్దకు వచ్చి కరస్పర్శ గావించిరి.

ఆసియావాసులందరికీ ఈ మహాసభ అత్యంత ప్రధానమైనదనీ, ఇలాంటి మహాసభ భారతదేశములో సమావేశమగుట కిదే ప్రథమము కావచ్చుననీ తెలిపి మహాత్ముడీ విధముగ ఉపన్యసించెను:

"తియ్యని తలపులతో ఇచటనుండి మీమీదేశములకు తిరిగివెళ్లండి. సత్యమే భగవంతుడు. కనుక మీరు ఆ బ్రహ్మాండమైన సత్యసౌధనిర్మాణమునకు సర్వప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను.

"ఆసియా ప్రజల, ప్రభుత్వముల ప్రతినిధులు ఇచట ఎందుకు సమావేశమైనారు? యూరప్‌పైగాని, అమెరికాపైగాని లేక ఆసియా ఏతరరాజ్యాలపైగాని యుద్ధము సాగింపుటకా? ఎన్నటికీ కాదు. ఆసంగతి విస్పష్టంగా, ఆ సందిగ్ధంగా తెలియజేస్తున్నాను. భారతదేశ వాంఛితార్థం అది కాదు భారతదేశ లక్ష్యము అది కానే కాదు

"ప్రధానంగా- లేక హెచ్చుగా అహింసామార్గమున భారతదేశము స్వాతంత్ర్యమునుపొంది. ఆ స్వాతంత్ర్యమును ప్రపంచమందలి ఇతరప్రాంతములపరాధీన మొనర్చుటకుగాని, స్వాధీనము చేసుకొనుటకుగాని వినియోగించడమే సంభవిస్తే అందుకు నేను చాలావిచారిస్తాను. యూరపియన్ రాజ్యాలు ఈ భూఖండమును ఘాలాకాలముగ పీల్చి పిడించిఉండవచ్చును. అయినా కూడా భారతదేశము అట్టి యూరపియన్

3 వ పేజీ చూడుడు

సర్వపక్ష సమ్మతమైన రాజ్యాంగ నిర్మాణమునకు సంస్థానాలతోడ్పాటు

బొంబైలోజరిగినస్థాయిసంఘసమావేశతీర్మానం

బొంబాయి, ఏప్రిల్ 1: రేపు నరేంద్రుల సభకు నివేదింపవలసిన తీర్మానముపై నేడు నరేంద్రమండలి స్థాయిసంఘమువారు చర్చ ముగించిరి. అందరికి అంగీకారమగ రాజ్యాంగవిధాన నిర్మాణమునకు సంపూర్ణముగా తోడ్పడువాంఛను తీర్మానము పునరుద్ఘాటించెను. జనవరి 29 తేదీన నరేంద్రులు గావించిన తీర్మానమును ధృవపరిచెను. నరేంద్రులు ప్రజాప్రతినిధి పరిమత్తులో చేరుటకు సరియైన సమయము తత్పరిమత్తు ఆఖరుదశలోనని, సభవారు తీర్మానంద్వారా అభిప్రాయము వెల్లడించిరి. అవగా వర్గరాజ్యాంగ విధాన నిర్మాణము పూర్తియై, యూనియను రాజ్యాంగ విధానము చర్చకుపచ్చు దశలో నరేంద్రులు ప్రజాపరిమత్తులో చేరవలెనని సభవారు అభిప్రాయము వెల్లడించిరి. ఫిబ్రవరి 20 వ తేదీ ఆట్లీ ప్రకటనవల్ల ఉత్పన్నమైన పరిస్థితులను తీర్మానము సింహావలోకనము గావించెను. పారమౌంటసీ అధికారము రద్దయిన తరువాత సంస్థానములు స్వతంత్ర దేశములుగా రాయబారాలు జరుపుస్థితిలో నుండునని గుర్తించెను. పారమౌంటసీ అధికార పరిసమాప్తికి సంబంధించిన విషయములను గూర్చి సార్వభౌముని ప్రతినిధితోను, సంధులు, పారమౌంటసీ అధికారము విషయమై అమాత్య రాయబార వర్గ మెమొరాండము నందలి నాల్గవపేరాలో ఉదహరింపబడిన విషయములను గూర్చి తాత్కాలిక ప్రభుత్వముతోను రాయబారములు జరుపు అధికారమును తీర్మానము నరేంద్రమండలి అడ్డుతున్నదు.

(8 వ పేజీ చూడుడు)

ప్రభుత్వోద్యోగుల పంపకం

మద్రాసు, ఏప్రిల్ 2: ప్రభుత్వోద్యోగాలలో సాంఘిక ప్రాతినిధ్యం వరుసక్రమం నిర్ణయించే ప్రభుత్వఉత్తర్వు (జి. ఒ) ను మదరాసు ప్రభుత్వంవారు సవరింపదలచిరి ఇదివరకు 12 స్థానములలో ఒకటి హరిజనులకు యిచ్చుచుండిరి. ఇకముందు 24 ఉద్యోగాలలో 7 గురు బ్రాహ్మణేతరులను, 4 బ్రాహ్మణులను, 4 ఆంగ్లో ఇండియనులు, క్రైస్తవులు, 4 ముస్లిములు, 2 వెనుకబడిన జాతులవారు, 8 హరిజనులు వరుసగా నియమింపబడిన తరువాత తిరిగి మొదటివారికి యివ్వబడును.

ఇండోచైనాలో రాజరికం స్థాపించడానికి ఫ్రెంచివారి ప్రయత్నాలు

మాజీచక్రవర్తి బోడాయ్ విముఖత

సైగాన్, ఏప్రిల్ 1: ఇండోచైనాకు, క్రొత్త ఫ్రెంచి హై కమీషనర్ ఎమైల్ బొల్లార్డు రాగానే, సత్వర సంధి పరిష్కార సమాలోచనలు ప్రారంభం గావచ్చును, వీట్‌నాం రిపబ్లిక్ అధ్యక్షుడు హోచిమిన్హ్ రాయబారిగా, అన్నాంమాజీ చక్రవర్తి బోడై, తక్షణ యుద్ధ విరమణను సమర్థిస్తాను, వీట్‌నాం సంధి ప్రతిపాదనలను గురించి ఫ్రెంచి కమీషనరుతో చర్చించుటకు త్వరలో సైగాన్ వస్తానని రాయిటర్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇటీవలనే హోచి బన్హ్ ప్రతినిధి చక్రవర్తి బోడైను హాంకాంగులో కలుసుకొని వీట్ సంధి ప్రతిపాదనలను గురించి నివేదించాడని తెలుస్తోంది.

చక్రవర్తి బోడై, వీట్‌నాం కనీస సంధి ప్రతిపాదనలను ఫ్రెంచి హై కమీషనరుకు అందజేస్తాడు. ఈ ప్రతిపాదనలో 18 లక్షల వీట్‌నామీయులు నివసిస్తున్న టాంకింగ్, లయోస్, కొచ్చిన్ చైనాలను ఒకే ఐక్య రిపబ్లిక్‌గా యేర్పాటు చేయాలని, ఈ రిపబ్లిక్ ఫ్రెంచి యూనియన్‌లో అంతర్భాగంగా ఉంటుందనీ, కొచ్చిన్ చైనారాజకీయ ప్రతిపత్తివిషయమై ప్రజాభిప్రాయాన్ని కనుగొనుటకు హోచిమిన్హ్ సంసిద్ధుడుగా ఉన్నప్పటికి, యేపరిస్థితుల్లో నైనాసరే, కొచ్చిన్ చైనా వీట్‌నాం రిపబ్లిక్‌నుంచి విడదీయగూడదని—సూచించబడినట్లు తెలుస్తోంది. ఈ సంధిప్రతిపాదనల మెమొరాండమును, కొచ్చిన్ చైనాలో ప్రవాసజీవితాన్ని గడుపుతున్న హోచిమిన్హ్ సహచరులు తయారుచేస్తున్నారు. త్వరలోనే యిది ఫ్రెంచి హైకమీషనరుకు పంపబడుతుంది. ఈ ప్రతిపాదనలను ఫ్రెంచిప్రభుత్వం త్రోసిపుచ్చితే, కడవరకు పోరాడితీరుతాయని, ప్రముఖ వీట్‌నాంనాయకుడు ఒకడన్నాడు:

వీట్‌నాంకు, అధికారవివర్జితమైన నామమాత్రపురాజుగా ఉండాలని, బోడైను ఫ్రెంచివారు ప్రోత్సహించవచ్చును, కాని బోడై (చక్రవర్తి) స్వతంత్ర అన్నాం దేశంలో స్వతంత్రపౌరునికుండే ప్రతిపత్తి తనకు కావాల్సిందని స్పష్టంగా చెప్పాడు రాజపదవీవ్యామోహం ఆయనకు లేదని యీ వీట్‌నాంనాయకు డన్నాడు. 18 మాసాలక్రితం సింహాసనాన్ని పరిత్యజించిన చక్రవర్తి యిప్పుడు హాంకాంగ్ ప్రవాసజీవితాన్ని గడుపుతున్నాడు. "అన్నామీయాబారులు కోరితేనే తప్ప తాను రాజ్యాధికారాన్ని స్వీకరించనని, ప్రస్తుత ఇండోచైనా యుద్ధానికి తక్షణపరిష్కార మేమీ కనిపించడంలేదని యివ్వార పారిస్ ప్రెస్ విలేఖరి సందర్శించగా తెలియజేశాడు.

మెడగాస్కార్‌లో జాతీయ విప్లవం

స్వాతంత్ర్యసంపాదనకై ఫ్రెంచిస్థావరాలపై దేశీయుల ముట్టడి

ప్యారిస్, ఏప్రిల్ 1 ఆఫ్రికాఖండం యొక్క దక్షిణాగ్రానికి సమీపంలోఉన్న మెడగాస్కార్ ద్వీపంలో బ్రహ్మాండమైన ప్రజావిప్లవం ప్రజ్వలించింది. ఫ్రెంచి ప్రభుత్వపరిపాలనా పద్ధతిని నిరసిస్తూ, మొన్న ఆదివారంనాడు, వందమంది ద్వీపవాసులు, బల్లెములతోటి, కత్తులతోటి, కొర్మాంగారివద్ద ఉన్న ఫ్రెంచి సైనికదళంపై దాడిచేసి 20 మంది సైనికులను చంపడంతో యీవిప్లవం ప్రారంభమైంది. రెండు రోజులక్రితం ప్రారంభమైన యీ విప్లవం ద్వీపమంతటా వ్యాపించింది. ఇందుకు ప్రజలు యిదివరకే సర్వసన్నాహాలు చేసుకున్నారాఅని అనిపిస్తోంది.

ఈప్రజావిప్లవాన్ని అణచుటకు ఫ్రెంచి ప్రభుత్వం విమానాలద్వారా సైన్యాలను పంపింది. పరిస్థితి విషమించి ప్రమాదకరంగా పరిణమించిన ప్రదేశాల్లోయీసైన్యా లుంచబడ్డాయి.

(8 వ పేజీ చూడుడు)

భారత లక్ష్మీ బ్యాంకులి॥
హెడ్డాఫీసు-మచిలీపట్నం.
బ్రాంచీలు - కాకినాడ, గవర్నరుపేట (బెజవాడ), రామారావుపేట (కాకినాడ) బొబ్బిలి, బెజవాడ, గుడివాడ, గూడూరు, నరసాపురం, నూజివీడు, రాజోలు.
మద్రాసు 15-ఎ, ఆర్మీనియన్ వీధి,
వైర్కాక్, బోర్డు ఆఫ్ డైరెక్టర్సు- రాజా ఆఫ్ బొబ్బిలి, K. C. I. E.,
సీజన్ డిపాజిట్లు
8 మొదలు 6 నెలల వాయిదాలో, 30-9-47 తేదికి మించకుండా
సాలుకు 3% మొదలు 3¼% వడ్డీతో అన్ని బ్రాంచీలలోను అంగీకరించబడును.
వివరములు ఏ బ్రాంచీలోనైనను తెలిసికొనవచ్చును

గంటల పంచాంగం

సర్వజిత్ సం॥ చైత్ర శు॥ త్రయో॥
1947 సం॥ఏప్రిల్ 3 గురువారం
శు॥ త్రయోదశి రా॥11-5 పూర్వ రా 12-11
వర్జ్యం ప 8-57 ల 10-19 శు.
శు॥ చతుర్దశిఏప్రిల్ 4 శుక్రవారం
శు॥చతుర్దశి రా 9-48 ఉత్తరా॥11 39 వర్జ్యం
ఉ 7-14 ల 38-48 శు.

ఆంధ్రపత్రిక
సర్వజిత్ సం॥చైత్ర శు॥ త్రయో॥
గురువారము

హరిజనోద్ధరణ

సత్యము, అహింస ఎంత పరమ పవిత్రమైన లక్ష్యములో, హరిజనోద్ధరణ సైతము గాంధి మహాత్మునకు అంత పరమ పవిత్రమైన లక్ష్యమే. ఈ లక్ష్య సాధనకు ఆయన గత రెండు దశాబ్దములపైనుంచియు దీక్షాబద్ధకంకణుడై అహర్నిశలు కృషిచేయుచున్నాడు. తరతరములనుండియు మన దేశమున పాటింపబడుచున్న అస్పృశ్యతా విధానమును రూపుమాపుటకు కఠోర తపస్సును ఆచరించుచున్నాడు. దేశ స్వాతంత్ర్యమునకును, దీనజనోద్ధరణకును ఏకాగ్రతతో పనిచేయుచున్న మహాత్మునకు అస్పృశ్యతా నివారణ అత్యంతఆత్మీయమైనసమస్య.

పరమతసహిష్ణుతకు, ధర్మజిజ్ఞాసకు ప్రఖ్యాతిగాంచిన మన హిందూమతము తనలో కొందరిని ఈ విధముగ అస్పృశ్యులుగ భావించి, వారికి సాధారణ మానవహక్కులను సైతము సమకూర్చక మిన్నకుండుట నిజముగ గర్హింపదగిన విషయమే.

హిందూమతము ఒక మహావట వృక్షమువంటిది. వివిధ వర్ణములు, తెగలు దాని శాఖోపశాఖలు. శాఖోపశాఖలన్నియు సరిసమానముగ అభివృద్ధిచెందని పక్షమున ఆ మహావృక్షమునకు అందవిహీన మేర్పడును, దాని పొంకమే చెడిపోవును. ఇట్టివైకల్య మేర్పడకుండ చూడవలసిన బాధ్యత హిందూ సామాజికులందరిపైననూ సమానముగవున్నది.

అస్పృశ్యతా నివారణకును, హరిజనాలయ ప్రవేశార్హత ఇచ్చుటకును మద్రాసు శాసనసభ మొన్న రెండు ముఖ్యమైన బిల్లులను ఆమోదించి శాసననిర్మాణము చేసినది.

హరిజనాలయ ప్రవేశార్హత బిల్లును శాసనసభయందు ప్రవేశపెట్టుచు మంత్రిరాజన్‌గారు చెప్పిన ఈమాటలు గమనింపదగినవి. "సవర్ణ హిందూ కుటుంబమునకు చెందిన నేను ఈ బిల్లును ప్రవేశపెట్టుట నిమ్నజాతులయెడల మా పూర్వీకులు చేసిన పాపములకు ప్రాయశ్చిత్తము చేసికొనులేనని భావించుచున్నాను.. పరమపవిత్రులైన శ్రీ రామానుజులవారి పేరుపైననూ, మహాత్మా గాంధి పేరుపైనను నా మనస్సును లగ్నముచేసి నేనీపనికి ఉపక్రమించుచున్నాను."

హరిజన పౌరస్వత్వహక్కుల బిల్లును హరిజనోద్ధరణ శాఖా మంత్రి కూర్మయ్యగారు ప్రవేశపెట్టిరి. రాష్ట్రమున మధుర, శ్రీరంగము, కంచి మొదలైన పవిత్రక్షేత్రములలోని అనేక ప్రముఖ దేవాలయములలో ఆయా దేవాలయముల యజమానులు హరిజనులకు ప్రవేశార్హతను ఇదివరకే కలిగించి యుండిరి. కాని ఇంకనూ తిరుపతి మొదలైన ఇతర ప్రముఖాలయములలో హరిజనులకు ప్రవేశ మివ్వవలసియున్నది.

హరిజన దేవాలయ ప్రవేశార్హత అనునది ప్రభుత్వ శాసనములతో నిమిత్తము లేకనే ఐచ్ఛికముగ సవర్ణ హిందువులు సమకూర్చవలసిన విషయము. మిగతా దేవాలయముల యజమానులు ఇకనైనను బుద్ధిపూర్వకముగ హరిజనులకు ప్రవేశము నిచ్చి, ఈ సామాజిక సంస్కరణోద్యమమునకు హృదయపూర్వకముగ సహాయపడి, ప్రజాదరణకు పాత్రులయ్యెదరని ఆశించుచున్నాము.

హిందూసామాజిక వ్యవస్థకు అస్పృశ్యత పెద్దకళంకముగ పరిణమించినది. దీనిని నివారించి, మహాత్ముని ఆశయమును సఫలీకృతము చేయుటకు ఉద్యమించి మద్రాసు ప్రభుత్వము అమలు పరిచిన ఈ రెండు శాసనములును ప్రశంసార్హమైనట్టివి

హరిజనులు ఇకమీద దేవాలయ ప్రాంగణములయందున్న కొలనులలోస్నానమాడవచ్చును; ఆలయములలో ప్రవేశించి సవర్ణులతో సమానముగ అర్చనాది కార్యక్రమములు సాగించవచ్చును, కాఫీహోటళ్లు మొదలైన స్థలములలో వారి ప్రవేశమునకు ఎవరును అడ్డుపడుటకు వీలులేదు. అభ్యంతరపెట్టిన యెడల అది శిక్షార్హమైన నేరముగ ఎంచబడును.

సవర్ణ హిందువులతో పాటు సమానముగ పౌరస్వత్వ హక్కులను, దేవాలయ ప్రవేశార్హతను చేకూర్చిన ప్రభుత్వము హరిజనులకు తగినంతగ ఆర్థికాభివృద్ధి సదుపాయములను, తదితర మానవజీవిత సౌకర్యములను కూడ చూపవలసివున్నది. అప్పుడే హరిజనోద్ధరణ కార్యక్రమము పూర్తిగ నెరవేరినట్లు; మహాత్ముని ఆశయము ఫలించినట్లు.

మహాత్ముని ఉపన్యాసం

(1-వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు తనకు తెలిపిన విషయాలను గాంధీజీ ఈ రోజున వైస్రాయిని కలుసుకొన్నప్పుడు ఆయనకు నివేదించెదరని తెలుస్తున్నది. వీలైనంత త్వరగా ఇక్కడి పని ముగించుకొని తిరిగి బీహారు వెళ్లాలని గాంధిజీ అభిలషించుచున్నట్లు తెలియుచున్నది. ఆకారణంగానే గాంధిజీ రాజప్రతినిధితో ప్రతిరోజూ ఇంత దీర్ఘసంభాషణలు జరుపుతూ ఉన్నట్లు తెలుస్తున్నది. గాంధిజీ ఢిల్లీలో ఉన్నంతకాలమూ ఈ సంభాషణలు ఇలాగే జరుగుతూ ఉంటవని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి తెలుపుతూ ఉన్నాడు. నిన్నటి సమావేశానంతరం గాంధీజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య కృపలానీతో సంప్రతించారు

సాయంత్రం పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, సి. రాజగోపాలాచారి, రాజేంద్రప్రసాదు, అబ్దుల్ గఫార్‌ఖాన్, కమలాదేవి, జయరాందాస్ దౌలత్‌రాం, ఆచార్య కృపలానీ గార్లు గాంధిజీని సందర్శించి మాట్లాడారు. తనకూ రాజప్రతినిధికీ ఉదయంజరిగిన సంభాషణల వివరాలను గాంధిజీ వీరికి నివేదించినట్లు తెలుస్తున్నది. ఈ సమావేశము దాదాపు రెండుగంటలు జరిగింది.

నిన్నను పండిట్ నెహ్రూ, రాజకుమారీ అమృతకౌర్‌గార్లు కూడా రాజప్రతినిధిని విడిగా కలుసుకున్నారు.

గాంధిజీ ప్రార్థనసభ

నిన్న సాయంత్రం గాంధిజీ ప్రార్థనసభలో ఖురాన్ పఠనం జరుగుతూ ఉండగా ఇద్దరు వ్యక్తులు అభ్యంతరపెట్టారు. ఈమధ్య ఇక్కడ జరిగిన మతకలహాల్లో వీరి బంధువులు మరణించియుండిరి. గాంధిజీ వీరివురితోనూ వాదిస్తూ ఉండగా ప్రజల్లో కొందరువచ్చి వారిద్దర్నీ అవతలికి తీసుకువెళ్ళిపోయారు. తన ప్రార్థనానంతర ప్రసంగంలో ఈ విషయం ప్రస్తావిస్తూ, మతకల్లోలములలో మిత్రులను, స్నేహితులను కోల్పోయిన భావాలు ఎలాఉంటవో తాను గ్రహించగలననీ గాని మతగ్రంథాన్ని నిరసించినంత మాత్రాన మరణించినవారికి తిరిగి ప్రాణాలు రావు అని గాంధీజీ చెప్పారు.

గాంధీజీ ప్రార్థనానంతర ప్రసంగం గురించి ఈ క్రింది అధికారప్రకటన వెలువడింది.

ప్రార్థనసభలో ఖురాన్‌షరీఫ్ పఠనం జరుగుతూ ఉండగా ఒక హిందూ యువకుడు అందుకు అభ్యంతర పెట్టెను. ఇందువల్ల సభలో కొద్ది అల్లరి జరిగింది. ప్రార్థనసభనుండి ఆ యువకుని తీసుకొనివెళ్లిరి. ఆ పద్రవాదు లేనందున తన ప్రార్థన కార్యక్రమంలో మార్పు చేయవలసిన అవసరము లేకపోయిననూ, ఆ రోజు, ఆ కార్యక్రమమును మార్చుచుంటిమని గాంధిజీ ప్రకటించెను. తాను సాధించిన విజయము వాస్తవమైన విజయం కాదని ఆ యువకుడు గ్రహింపకలుగునని తా నట్లు చేసితినని గాంధిజీ ప్రకటించెను. ఇలాంటి అనాలోచిత పనులవల్లనే దేశంలో దారుణమైన సంక్షోభం ప్రజ్వరిల్లుతున్నదని గాంధిజీ తెలిపెను. దౌర్జన్యపద్ధతులు విసర్జింపవలసిందని గాంధిజీ హెచ్చరించెను. తాను బీహారు ముస్లిములలో నెలకొన్న భయాన్ని తొలగించుటకు హిందువుల హృదయాల్లో ప్రేమను నెలకొల్పుటకోసం కృషి చేయుచున్నానని, ఆ కృషి ఫలించిన భారతదేశం యావత్తు శాంతియుతంగా ఉంటుందనీ అన్నారు.

"చరిత్రలో ఇప్పటికీ ఏదేశమూ పిచ్చికంగా తన అధీనదేశమునకు స్వాతంత్ర్యం ఇచ్చి ఉండలేదు. కాని బ్రిటిషువారు ఈ నాడు ఇలాంటిపని చేయడానికే ప్రయత్నిస్తున్నారు. వారి గత ప్రవర్తన ఎలా ఉన్నప్పటికీ వారు నిష్కపటులని విశ్వసించుట మంచిది. కాని భారతీయులు ఈ అంతఃకలహాలతో అసభ్యముగ, హేయముగ ప్రవర్తింప నున్నారో? అలా జరిగే పక్షంలో దేశమున శాంతిభద్రతల రక్షణకు బ్రిటిష్‌వారు తమ సైన్యమును ఈ దేశమునందే ఉంచివేయవచ్చును. కాని అలాంటి అగత్యాన్ని కల్పించే ఉన్మాద చర్యలకు భారతీయులు గడంగరనే ఆశిస్తున్నాను." అని గాంధిజీ తెలిపెను.

జాతీయ వారోత్సవం

1 వ పేజీ తరువాయి

ముస్లింల యొక్కయూ రక్తం త్రివేణీ సంగమంవలె వీరప్రవాహమైకలుగట్టింది. నాటినుంచీ, ఈ రెండు తేదీలు జాతి యొక్క స్మృతిపథంలో నాటుకొని పోయినవి; మొదటి తేదీ మన స్వాతంత్ర్యేచ్ఛకు సంకేతంగాను రెండవది జాతీయైక్యతకు చిహ్నంగాను నిలిచినై.

ఇక త్వరలో మన స్వాతంత్ర్యేచ్ఛ నెరవేరనున్నప్పటికీ, మన జాతీయైక్యతకు నేడు తీవ్రమైన ప్రతిబంధకాలు యేర్పడినవి. మనమిప్పటికైనా తెలివితెచ్చుకొన నిపక్షంలో యీనాడు మనకత్యంత సమీపంలో కనిపిస్తున్న స్వాతంత్ర్యంకూడా చివరకు యెండమావిగా పరిణమించవచ్చును. కాబట్టి యీ సంవత్సరం మనం జరపవలసిన జాతీయవారానికి ఇదివరకు ఎన్నడూ లేని అపూర్వ ప్రాధాన్యం ఉన్నది. మనత ప్రజలలో జాగృతమైన శక్తినీ ఉద్వేగాన్నీ జాతీయ పునర్నిర్మాణానికి అనుసంధించాలి. మనకు సంక్రమించనున్న అధికారాన్ని దేశంలోని ఏ ఒక వర్గమో ఏ ఒక కూటమికాగక సామాన్య ప్రజానీకమే నిర్వహించాలని మనం కోరుతున్నట్లయితే, యీ లక్ష్యాన్ని సాధించడానికి మనకు నిర్మాణ కార్యక్రమమొక్కటే శరణ్యం; ప్రజానీకము యొక్క దారిద్ర్యాన్నీ అజ్ఞానాన్నీ వేరంటా నిర్మూలించి వేయడానికి ఇంతకంటె సమగ్రమైన పథకం వేరే లేదు.

రాష్ట్రకాంగ్రెసు కమిటీల అధ్యక్షులున్నూ, కార్యదర్శులున్నూ ఇటీవల అలహాబాదులో సమావేశమై నిర్మాణ కార్యక్రమ నిర్వహణకు ఒక పథకం రచించారు; దీనిని కార్యవర్గం గూడా ఆమోదించింది. జాతీయవారంనాడు కాంగ్రెసు సేవకులు దేశమంతటా ఈ పథకాన్ని ఆచరణలో పెట్టడానికి ఉపక్రమించాలి. ఈ కార్యక్రమానికి కావలసినధనము అంగబలమూ సమకూర్చుకోవాలి. కాంగ్రెసు కార్యదర్శులు రాష్ట్ర కాంగ్రెసు కమిటీలకు ఈవిషయమై లోగడనే సవివరంగా ఉత్తర్వులు జారీచేశారు, ప్రతి కాంగ్రెసు సేవకుడూ ఈకార్యక్రమాన్ని నిర్వర్తించగలడనీ, ప్రజలు శక్తివంచన లేకుండా తోడ్పడగలరనీ ఆశిస్తున్నాను.

దేశంలో మతకలహాలవల్ల అనేకచోట్ల బహిరంగ సమావేశాలు ఊరేగింపులు నిషేధింపబడినవి; ప్రజలూ కాంగ్రెసు సేవకులు ఈ నిషేధాజ్ఞలను ఉల్లంఘించరాదు. కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమంలో మత సామరస్యానికి చాలాప్రాధాన్యమివ్వబడింది. ప్రజలు మతవైషమ్యాన్ని ప్రేరేపించే పనులకు వేటికీ దిగకూడదు. స్వతంత్ర ప్రజాస్వామ్య భారతదేశానికి క్రమశిక్షణ, ఆత్మత్యాగము, నిర్మాణ కార్యక్రమముద్వారా పునాదులు వేయగలమే గాని కేవలం రాజకీయ ప్రదర్శనలద్వారా దేనినీ సాధించలేమనే విషయము ఇప్పటికైనా గుర్తించదగియున్నది.

ఫ్రాంకో ప్రకటనకు, రాజరికవాదుల తిరస్కృతి

లిస్బన్, ఏప్రిల్ 1. తాను పరిపాలనాధిపత్యాని వహిస్తున్నంత కాలమూ, స్పెయిను రాజులేని, రాజరిక రాజ్యంగా ఉంటుందని, తన అనంతరం స్పెయిను రాజరిక దేశమౌతుందని, యిటీలల జనరల్ ఫ్రాంకో చేసిన ప్రకటనను, రాజరికవాదులు అంగీకరించడం లేదు.

స్పానిష్ రాజరిక సింహాసనం తనకు లభించాలనే, 33 ఏండ్ల వయస్కుడు డాన్‌జుఆన్ ఫ్రాంకో ప్రకటనను ఆమోదించలేదు.

"నూతన రాజ్యాధికార సంక్రమణ చట్టాన్ని ప్రకటించే ముందుగా జనరల్ ఫ్రాంకో, డాన్‌జుఆన్‌ను సంప్రదించలేదు. ఈ చట్టం ఫలితంగా స్పెయిను రాజ్యానికి భవిష్యత్ రాజును తానేనని కౌడిల్లా ప్రకటించుకొన్నాడు. స్పానిష్ రాజ్యానికి వాస్తవిక వారసుడైన తనను, స్పానిష్ ప్రజానీకాన్ని సంప్రదించకుండా ఫ్రాంకో చేసిన యీ ప్రకటనను, డాన్‌జుఆన్ అంగీకరించడు" అని డాన్‌జుఆన్ అధికారిక ప్రతినిధి యివ్వాళ రాయిటరు విలేఖరికి తెలియజేశాడు. ఇలాంటి ప్రకటనవే, స్పెయినులోను, విదేశాలలోను తలదాచుకొంటున్న రాజరికవాదులు త్వరలోనే చేయవచ్చని తెలుస్తోంది.

"ఏ వర్గానికిగాని, ఏ పక్షానికిగాని దాసోహమంటు స్పెయిన్ రాజరికం పడి ఉండదు" అని 1945 లో తాను చేసిన ప్రకటనకే డాన్‌జుఆన్ కట్టుబడి ఉంటుందని మాడ్రిడ్‌లో రాజరికవాదవర్గాలు తెలుపుతున్నారు.

స్పెయినును రాజులేని రాజరికరాజ్యంగా ప్రకటించిన తుణంలోనే, కమ్యూనిస్టు వ్యతిరేకమైన, ఫ్రాంకో వ్యతిరేకమైన, రాజరికవాదవర్గా న్నొకదానిని నూతనంగా వెంటనే స్థాపిస్తామని మాడ్రిడ్ రాజరికవర్గాలు ప్రకటన చేశాయి.

బోర్బన్ వంశీకుడైన డాన్‌జుఆన్‌ను స్పెయిన్ రాజ్యానికి చట్టసమ్మతమైన వారసుడుగా, యీ నూతనవర్గం గుర్తిస్తుందట. వివిధ వర్గాల రాజరికవాదులనుకూడ గట్టుకొని బలీయమైనపార్టీని సృష్టించేందుకు, నిరంతర సమావేశాలు, సమాలోచనలు జరుగుతున్నాయి. ఈ సమాలోచనలలో రిపబ్లిక్ వ్యతిరేకులైన సుప్రసిద్ధ రాజకీయజ్ఞులు, పాల్గొంటున్నారట.

"స్పెయిన్‌లో రాజరికాన్ని పునఃసృష్టించాడని ఫ్రాంకో తలపెట్టే యత్నానికి బ్రిటన్ వర్షిస్తాంది" అని బ్రిటిష్ విదేశాంగకార్యాలయ ప్రతినిధి ఒకడన్నాడు: ఫ్రాంకోప్రకటన ఫలితంగా, ఫ్రాంకో స్పెయిన్ పట్ల బ్రిటనువైఖరి, సెవియిల్‌తో బ్రిటిషుసంబంధాలు మారబోవని యీయన అన్నాడు. భవిష్యత్తులో తమ అభీష్టాల కనుగుణ్యంగా ఎటువంటి ప్రజాస్వామిక రాజ్యాంగపద్ధతిని ఎంచుకోవాలో అది స్పెయిన్ ప్రజలు నిర్ణయించుకోవలసిందే నని బ్రిటిషు ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. అనీ యీ ప్రతినిధి అన్నాడు.

జర్మనీ చెల్లించవలసిన యుద్ధనష్టపరిహారాలు

మాస్కో, ఏప్రిల 1: జర్మనీనుంచి రాబట్టుకోవాల్సిన యుద్ధనష్టపరిహారవిషయంలో అనుసరించాల్సి విధానాన్ని తెలుపుతూ, జర్మనీ, సంధిరచనకై నియోజితులైన విదేశాంగమంత్రుల డిప్యూటీల తరపున స్పష్టమైన సమగ్రమైన శిఫార్సులను రేపటిలోగా సూచించేనిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించాలని సోవియట్ ప్రతినిధి ఆండ్రి ఎమనస్కీ యివ్వాళ డిప్యూటీల సమావేశంలో కోరాడు: ఈ శిఫార్సులను డిప్యూటీలు చర్చించి, ఆపిమ్మట విదేశాంగమంత్రులకు సంపాలని విమనిస్కీ సూచించాడు.

ఇలాంటిచర్య కుపక్రమించడానికి డిప్యూటీలకు అధికారమున్నదా? అని అమెరికన్ ప్రతినిధి ప్రశ్నించాడు. మిత్రమండలి యుద్ధనష్టపరిహారసంఘాధ్యక్షుడు జాక్వెస్ రూపఫ్ రేపు సంపూర్ణమైన ప్రకటన చేయమన్నాడు గనుక అందాకా ఆగుదామని చివరకు డిప్యూటీలు అంగీకరించారు.

మిత్రమండలి యుద్ధ నష్టపరిహార సంఘాన్ని పునర్నిర్మించి, నష్టపరిహారవిధానాన్ని స్పష్టంగా నిర్వహించాలని యీవిధానవెంటనే అమలుపెట్టేటట్లు చూడాలని విమనిస్కీ డిప్యూటీల యిష్టాగోష్ఠిలో తెలియజేశాడు.

మద్రాసుప్రభుత్వ భూమిశిస్తు విధానం

ప్రభుత్వఆలోచన:త్వరలోరివెన్యూమంత్రిప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 2.

మద్రాసు ప్రధాని ఓమందూరి రామస్వామి రెడ్డిగారి అధ్యక్షతను మద్రాసు మంత్రులు నిన్న సాయంత్రము సమావేశమై శ్రీ తెన్నేటి విశ్వనాథముగారు ఎస్టేటు ల్యాండు రెవెన్యూ బిల్లునుగూర్చి వ్రాసిన జాబునుగూర్చి చర్చించినారని తెలియుచున్నది. దానినిగూర్చి దీర్ఘముగా చర్చించిన మీదట ఇప్పటి రెవెన్యూ మంత్రిగారు వారి విధానమును వివరించుచూ లేపటెల్లుండి ఒక ప్రకటనచేయుటకు అధికారమునుగూడా ఇచ్చినరనిగూడా తెలియుచున్నది.

భూమి సమస్యకు సంబంధించి ఒక శాసనము చేసినగాని దేశసంచారము చేయమని రెవెన్యూ మంత్రి గౌ॥ కళా వెంకట్రావుగారు నిశ్చయించుకొనినట్లు తెలియుచున్నది. భూమి విధానము, జమీందారీ, రైత్వారీ, పద్ధతి అని రెండువిధములుగా ఉన్నది. ఆదీగాక భూమి సాగుచేయువానికి, భూమి స్వంతదారుకు సంబంధము నిర్ణయింపబడవలసి ఉన్నది. 1937 లో కాంగ్రెసు ప్రభుత్వము అధికారములోనికి వచ్చినప్పుడు జమీందారీలనుగూర్చి ప్రకాశం కమిటీ ఒక నివేదికను తయారుచేసి ఉన్నది. ప్రకాశం ప్రభుత్వం అధికారములోనికి వచ్చినపుడు జమీందారీలను రద్దుచేయుచు ఒక శాసనము నేరుగా చేయుటకు ముందు రాజుగారి అనుమతి భారతప్రభుత్వ చట్టముక్రింద అవసరమని చెప్పి, ఆ అనుమతి కోసం ఆగకుండా జమీందారీలను రద్దుచేయుచూ ఒక తీర్మానమును చేయుటకు 1802 నాటి శిస్తులను అమలు చేయుచు ఎస్టేటు ల్యాండు రెవిన్యూ బిల్లునూ పెట్టుటకు నిశ్చయించుకొనిరి. కాని ఫిబ్రవరి 20 వ తేదీన ప్రధాని అట్లీచేసిన ప్రకటనను పురస్కరించుకొని చూసిన బ్రిటిషు ప్రభుత్వము అట్టి అనుమతి నిచ్చుటకు వెనుదీయదని ప్రస్తుత మంత్రివర్గమువారు అభిప్రాయపడుచున్నట్లు తెలియుచున్నది. రాజుగారి అనుమతి లభించడం కష్టము నే అభిప్రాయంతోనే 1802 పర్మనెంటు "సెటిల్‌మెంటు రేట్లను పెట్టుటకుప్రకాశం ప్రభుత్వం నిశ్చయించినది. అయితే జమీందారీలను వెంటనే రద్దు చేయు అవకాశము ఉన్నపుడు మరల 1802 నాటి శిస్తు రేట్లకు పోయి గందరగోళము పడుట అనవసరమనియు, రాష్ట్రమునకు అంతకూ సంబంధించి అన్నిరకాల భూముల సమగ్రశాసనము శీఘ్రముగ చేయుటను గూర్చి రెవెన్యూ మంత్రిగారు దీర్ఘముగా ఆలోచించుచున్నారు.

ఇక రైత్వారీ భూములను గూర్చి శిస్తులను తగ్గించుచు పాత రెవెన్యూ మంత్రి కొన్ని ప్రతిపాదనలను తయారుచేసిరిగాని అది ఒక బిల్లురూపమును పొందియుండలేదు. పైగా సెటిల్‌మెంటు తర్వాత సెటిల్మెంటుకు రైతుల శిస్తుభారము పెరిగిపోయినది. మార్‌ష్‌బ్యాంకుకమిటీ వారు కొంత పర్సంటు శిస్తు రెమిషనును సూచించియుండిరి. గాని అదిగూడా ఒక స్వరూపమును పొందలేదు. అదివరకు కాంగ్రెసుప్రభుత్వము ఇచ్చిన శిస్తు రెమిషనునుగూడా అడ్వయిజర్ల ప్రభుత్వము రద్దుచేసినది. ఏశాసనము చేసినా ముందు భూమిసర్వే అవసరము గాబట్టి గత ప్రభుత్వము ఒక స్పెషల్ ఆఫీసర్ను నియమించినది. గాని అతని నివేదిక ఇంకా రాలేదు. ఇదీగాక భూమిలేనివారి సమస్య రోజురోజుకూ విషమించుచున్నది. భూస్వాముల సంఖ్యకూడా పెరుగుచున్నది. దీనినిగూడా అరికట్టడానికి ప్రతిపాదనలను మంత్రిగారు ఆలోచించుచున్నారు.

అయితే ఇప్పుడు స్పష్టముగా కనిపించుచున్న ఈ పరిస్థితులను మరల పరిశీలించుటకని ఒక కమిటీనివేయుట ఈ మంత్రివర్గ ఉద్దేశ్యముగానట్లు తెలియుచున్నది. గాని ప్రతినిధి సంస్థలను ప్రముఖ రైతువాయకులను, ఈ శాసనము వర్తింపజేయబడువారి ప్రతినిధులను సాధ్యమైనంతవరకూ వెంటనే ఏప్రిల్ 15 వ తేదీలోపున మంత్రిగారు సంప్రదించ నిశ్చయించుకొన్నట్లుగూడా తెలియుచున్నది.

ప్రకాశం ప్రభుత్వమువారు మద్రాసు కౌన్సిలు జమీందారీలను రద్దుచేయుచూ ఒక తీర్మానమును చేసినే గాని మద్రాసు అసెంబ్లీలో ఒక తీర్మానమును ఇంకనూ చేసియుండలేదు.

అదీగాక ఎస్టేటుల్యాండు రెవిన్యూబిల్లు 1802 నాటి శిస్తులను అమలుచేయు ఉద్దేశ్యముతో ప్రకటింపబడినది గాని ఇంతవరకూ యే శాసనసభలోనూ ప్రతిపాదింపబడియుండలేదు. అందువల్ల సమగ్రమైన శాసనముచేయు ఉద్దేశ్యముతో దానిని ఆపి నిలిపి ఉంచుటకు గూడా ప్రస్తుత మంత్రివర్గమువారి అభిప్రాయము అయి ఉన్నట్లు గూడా తోచుచున్నది. ఎస్టేటు ల్యాండు రెవెన్యూ బిల్లుస్థానే వెంటనే జమీందారీల రద్దుచేయుచు కొత్త మంత్రివర్గము ఒక బిల్లును ప్రవేశపెట్టవచ్చును.

కోర్టు ఆఫ్‌వార్డ్సు అక్టును సవరించుమూ ఫలానాతేదీకి ఎస్టేట్ల మేనేజిమెంటు ప్రభుత్వము తీసుకొనవలెనను ఒక సూచనకలదు. రైత్వారీభూములతోపాటు సమానమైన శిస్తునిర్ణయించవలెనను సూచనగూడా ఒకటిగలదు. ఈలోపున రైతులకు వెంటనే లాయఖీగా ఉండుటకు చెర్వుల మరమ్మతుకుగూడా వెంటనే పూనుకొనవచ్చును. రైతు శాసనమును ఏ విధముగనూ ఆలస్యముచేయుట ప్రస్తుత మంత్రివర్గ ఉద్దేశ్యము కాదని చెప్పుచున్నారు. ఏ శాసనమైనా చేయుటకు ముందు ప్రాతినిధ్య సంస్థల వ్యక్తుల వ్రాతపూర్వకమైనట్టిగాని, లేదా బాజ్యాలములు గాని మంత్రిగారు అవశ్యము తీసుకొన నిశ్చయించుకొనినట్లుగూడా తెలియుచున్నది.

ప్రకాశం కమిటీ నివేదిక ప్రకారము 1802 రేట్లు అమలుకు భూమి సర్వే సెటిల్‌మెంటు, శ్లాబులు,అంతా అయ్యేవరకూ 7 ఏండ్లు పట్టునని గూడా అనుభవజ్ఞులు తెలిపినందున వెంటనే జమీందారీల రద్దుకు కొత్త మంత్రివర్గము పూనుకొనుటకు ఆలోచించు చున్నదని గూడా తెలియుచున్నది.

శ్రీ కళా వెంకట్రావుగారికి శ్రీరంగాగారి అభినందన

చెన్నపురి, ఏప్రిల్ 2: ఆంధ్రరాష్ట్రములోని అన్ని జిల్లాలనుండియు సుమారు నాలుగువందల టెలిగ్రాములను 600 ఉత్తరములను శ్రీ కళా వెంకట్రావుగారిని రెవెన్యూ మంత్రి అయిన సందర్భములో అభినందించుచూవచ్చినటుల తెలియుచున్నది. అభినందించినవారిలో శ్రీ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగాగారు 'భూమిసమస్యలగూర్చి జమీందారీ రైత్వారీశాసనముల గూర్చి మీకున్న ప్రత్యేకత నాకు తెలియును. ఈ నాములను చేర్చి జమీందారీబిల్లు, రైతులకు సహాయపడు ఇరరబిల్లులు త్వరలో ప్రవేశపెట్టెద రని ఆశించుచున్నాను. మీ కార్యక్రమములో నా సహాయసంప్రతుల ఇచ్చుచున్నాను" అని వ్రాసినటుల తెలియుచున్నది.

ఆంధ్రరాష్ట్రకిసానుకాంగ్రెసు అధ్యక్షులు గొట్రాపాటి వెంటసుబ్బయ్యగారు ఆంధ్రకిసానులు మీరు రెవిన్యూమంత్రి అయినందులకు సంతోషభరితులైనారు. మీఅధ్వర్యముక్రింద భూమికిసంబంధించిన అన్ని శాసనములు అమలులోనికి వచ్చునని ఆశించుచున్నాను. అని వ్రాసినటుల తెలియుచున్నది.

కొమ్మారెడ్డి సూర్యనారాయణ, దుగ్గిరాల బలరామకృష్ణయ్య, సి. రాజగోపాలాచారి, కుల్లూరి రంగయ్యగారలు గూడా అభినందనములు తెలిపిరి.

శ్రీ కళా వెంకట్రావుగారు 3-వ తేదీన పూండిరిజర్వాయరు చూడబోవుదురు.

మంత్రులతో గవర్నరు చర్చ

మదరాసు, ఏప్రిలు 2: గవర్నరుగారు నేడు కోటలో తమ కార్యాలయమునందు మంత్రులు, బి. గోపాలరెడ్డి, హ. సీతారామరెడ్డి, కల్లూరి చంద్రమౌళిగార్లను వేరువేరుగ పిలచి వీరి పరిపాలనశాఖల గూర్చి చర్చించిరి.

రేపు గౌ॥ కళా వెంకటరావుగారితో ప్రసంగింతురు.

సరస్వతి మహలు గ్రంథాలు

అచ్చువేయించుటకు ప్రభుత్వోపసంఘం

తంజావూరులోనున్న సరస్వతిమహలు నందున్న వ్రాతప్రతిగ్రంథాలలో ముఖ్యమయిన గ్రంథాలను అచ్చువేయుటకు, చెడకుండా నుంచుటకు తగు కృషి నిర్వయింప ప్రభుత్వంవారు యీదుపవారిని ఉపసంఘంగా నియమించిరి:—తంజావూరు రాజు, టి. వి. కటగోపాచారి (సెంట్రలు ఎం. ఎల్. ఎ) ఆర్. రంగస్వామి అయ్యంగార్, దేవరత్నం పిళ్లై ఎం. ఎల్ ఎ,లై బ్రేరియను.

భూబంధుకాలు

మదరాసు వ్యవసాయదారుల ఋణ పరిష్కారచట్టం తిరిగి సవరించాలని అంతవరకు ప్రస్తుతమున్న భూబంధుకాలు దారుల డక్రీలు అమలు జరుపకుండా నిలిపియుంచమని కోరుచు, ప్రధానివద్దకు న్యాయశాఖ మంత్రివద్దకు 1 వ తేదీన డి. వి. రామస్వామి, పి. ఆర్. రామానుజ రెడ్డిగార్లు శాసనసభ్యులును కంచుమూరి సత్యనారాయణగారును రాయబారం వెళ్లిరి.

ఆహారధాన్యాల కంట్రోలు నియమ విరుద్ధంగా ప్రవర్తించినందుకు మార్చి 15 తేదీతో అంతమయ్యే పక్షమునందు 103 కేసులు దాఖలు చేయబడినవి. అందు 69 శిక్షలు పడినవి

సర్ ఎస్. రాధాకృష్ణన్ రాజీనామా

ఉపసంహరణకు యూనివర్సిటీవారి ప్రయత్నాలు

కాశీ, మార్చి 31 కాశీ హిందూ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పదవికి సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు నిన్నటి దినము రాజీనామాను ఇచ్చినారు. వచ్చే జులయినుంచి వారు పని చేయడానికి సాధ్య పడదని యూనివర్సిటి కార్యవర్గము వారికి తెలియచేసినారు. విదేశాలలో ఆయన చేయవలసినపని ఎంతో ఉన్నట్లుగా రాజీనామాలో చెప్పినప్పటికిన్నీ ఆయన విదేశాలకు రాయబారిగా వెళుతాడనే పెద్దవదంతి ఒకటి ఉంది ఏమయినప్పటికిన్నీ ఆయన రాజీనామాను ఉపసంహరించుకొనేట్లు చేయడానికి గాంధీజీనీ, పండిత జవాహర్‌లాల్ నెహ్రూను యూనివర్శిటి కార్యవర్గమువారు సంప్రదించదలచినారు.

గ్లోబ్.

చెన్నరాష్ట్ర శాసనసభ కాంగ్రెస్‌పక్షంలో కలతలు

రాజమండ్రి బహిరంగసభలో ఉపన్యాసాలు

రాజమండ్రి, మార్చి 31 నిన్న సాయంకాలం ఈ పట్టణ కాంగ్రెస్ యాజమాన్యాన జరిగిన బహిరంగసభలో శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు రాష్ట్ర శాసన సభ కాంగ్రెస్ పక్షంలో ఇటీవల వచ్చిన కలతలనుగురించీ, ప్రకాశం పంతులుగారి నాయకత్వమూ, మంత్రివర్గమూ పోవడంగురించీ ఉపన్యసించారు. ప్రకాశం పంతులుగారికి రాజధాని ప్రజల నమ్మదన్న తేన్నా, శాసనసభ కాంగ్రెస్ పక్షంలో అధిక సంఖ్యాకుల అండ లేదనీ, ఇదే విషాదకరమైన ఘట్టమనీ, ప్రజల అభిప్రాయం ప్రకారం రాజ్యం జరగాలంటే చట్టంలో మార్పులు జరగాలనీ వారు అన్నారు.

సభలో పలువురు అన్నపూర్ణయ్యగారు, ప్రకాశంగారిని బలపరిచారాలేదా అని ప్రశ్నలు వేశారు. తాము బలపరిచారన

పశ్చిమ సామ్రాజ్యాల అస్తమయ సమయ మాసన్నమైంది

అఖిలఆసియామహాసభలో డా॥ షారీర్‌కు పండిట్ నెహ్రూ స్వాగతం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1. ఇండోనీషియా ప్రధాని డా॥ సుతాన్ షారీర్ అఖిల ఆసియా మహాసభ సంపూర్ణసమావేశానికి హాజరైనారు. డా॥ షారీర్ అంతర్జాతీయ సమావేశాలలో పాల్గొనడం ఇదే ప్రథమపర్యాయం.

"ఈ మహాసభ నిర్వహిస్తున్న వ్యవహారాలలో మాకు ఆసక్తి ఉండడం వల్లనే కాకుండా, మేము ఇంతకాలము బైటిప్రపంచంతో సంబంధం లేకుండా ఏకాంతవాసం చేయవలసివచ్చిందన్న కారణంనుంచికూడా మేమిా సమావేశానికి హాజరైనాము" అని మహాసభలో డా॥ షారీర్ ఉపన్యసిస్తూ అన్నాడు. సమావేశాలకు హాజరవడంకంటే కూడా వ్యక్తులతో పరిచయం చేసుకోడమే యెక్కువ ప్రధానమనీ, తానిక్కడ ఉండే రెండు రోజుల్లోనూ వీలైనంత యెక్కువ మందిని కలుసుకోవాలని చూస్తున్నాననీ, షారీర్ అన్నాడు.

పండిట్ నెహ్రూ డా॥ షారీర్‌కు స్వాగతం చెయ్యగా, షారీర్ ఎప్పుడేపని చేస్తాడో ఊహించలేమనీ, తలవనితలంపుగా ఏదో అసాధ్యంసాధించి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేయడం ఆయన కభ్యాసమనీ అన్నాడు.

"షారీర్ న్యూఢిల్లీ రావచ్చునని కొన్నిరోజులక్రిందట తెలిసింది; కాని మళ్లీ ఆ తరువాత సమావేశం సమాప్తమైన తరువాతిగాని ఆయనకు రావడం వీలుపడదని వర్తమానం వచ్చినది,

కాని చివరకు ఆయన తనవనిలంపుగా నిన్న అర్ధరాత్రే ఢిల్లీలో వచ్చివాలాడు. చాలామంది విమానాశ్రయంవద్ద ఆయనకు స్వాగతమివ్వాలని కుతూహలపడ్డారు; కాని ఆయన ఎప్పుడు వస్తాడో తెలియనందున ఇది సాధ్యపడకపోయింది. భారతదేశానికి డా॥ షారీర్ ఆగమనం చాలా ప్రధానమైన సంఘటన. ఇండోనీషియా గడచిన రెండు మూడు ఏళ్ళుగా ఆసియాఖండములో అత్యంత ప్రముఖపాత్ర నిర్వహించింది." అనంతరం పండిట్ నెహ్రూ నిన్న వచ్చినకొరియాప్రతినిధివర్గానికికూడా స్వాగతం చెప్పాడు.

అటుపిమ్మట ఆసియాలో సాగుతున్న స్వాతంత్ర్యోద్యమాలనుగురించి గ్రూప్‌కమిటీ రచించిన ఒక నివేదికను సభవారు ఆమోదించారు. ఈ సమావేశంవారు రాజకీయ సంబంధమైన విషయాలను చర్చించడం ఇదే ప్రథమ పర్యాయం. ఆసియాదేశాలలో సర్వత్ర, విదేశాధిపత్యాన్ని నిర్మూలించాలనితీవ్రంగాకాంక్షబయలుదేరిందనీ, అనేక కారణాలవల్ల పశ్చిమ దేశాలకు, అందులో ముఖ్యంగా బ్రిటన్‌కు ఆసియాదేశాలను ఇకమీదట దాస్యబంధనాలలో నిబంధించి ఉంచడం అసాధ్యమనీకాబట్టి అధికారమును శాంతియుతంగా ఆయా దేశాలకు ఎంత త్వరలో సంక్రమింపజేస్తే అంత మంచిదనీ, ఆ నివేదికలో ఉల్లేఖించబడింది ఆసియాదేశాలు సామ్రాజ్యతత్వం ఆసియాఖండంలో ఇక ఎంతోకాలం నిలవలేదనే మాటతోనూ విశ్వాసంతోనూ ప్రవర్తించాలనీ, పరాయిపాలన నుశీఘ్రంగా తొలగించడానికి గట్టిచర్యలు తీసుకోవాలనీ హెచ్చరించడమైనది. ఆసియా దేశాలలో రాజకీయదాస్యం అంతమొందిన తరువాత కూడా, ఆర్థికాధికారాన్ని సాగించడానికి పశ్చిమరాజ్యాలు ప్రయత్నించవచ్చుననీ, ఆర్థిక స్వాతంత్ర్యంలేని రాజకీయ స్వాతంత్ర్యం నిరుపయోగమనీ కొందరు ప్రతినిధులు అభిప్రాయపడినట్లుగా రిపోర్టులో వ్యక్తంచేయబడింది. భారత సముద్రప్రాంతంలో తన ప్రాబల్యాన్ని నిలబెట్టుకోడంకోసం బ్రిటన్ సిలన్ మలయా దేశాలల్లో స్థిరంగా పాతుకొనిపోవచ్చుననీ, కాబట్టి, ఈ రెండుదేశాల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూవుండాలని ఒక కంటిలో కనిపెడుతూ ఉండాలనీ నివేదికలో వ్రాశారు. ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని, ఆసియాదేశాలలో ఆధిపత్యం చలాయిస్తున్న ఏ వలసరాజ్యానికీ, తతిమ్మా ఆసియా దేశాలు సహాయపడగూడదని హెచ్చరించారు పరాయి ప్రభుత్వాలను తొలగించడానికి ఉద్యమాలు సాగిస్తున్న వివిధ ఆసియా దేశాలు ముఖ్యంగా, ఇండోనీషియా, ఇండోచైనా దేశాలయెడ సభవారు ఆదరాభిమానాలు ప్రకటించారు. బర్మా ఇండోనీషియా దేశాలలో ఉన్న భారతీయ సైనికులను ఉపసంహరించాలన్నదే తాత్కాలిక ప్రభుత్వ విధానమనీ, పట్టి పరిస్థితులలోనూ, భారతీయ సైనికులు స్వాతంత్ర్య ఉద్యమాలను అణచివేయడానికి ప్రయోగించబడదనీ, నివేదికలో స్పష్టీకరించబడింది

వివిధ ఆసియా దేశాలకు మిత్రరాజ్యవ్యవస్థలోనూ, ఇతర అంతర్జాతీయ సంస్థల్లోనూ సభ్యత్వ మిప్పించడానికి తాయశక్తులా తోడ్పడుతామని, చైనా భారతదేశాల ప్రతినిధులు వాగ్దానంచేశారు. ఆసియాదేశాలన్నీ, ఇండోనీషియా రిపబ్లిక్కును తక్షణమే గుర్తించాలని సూచించబడింది. ఇవాళ ఆపరార్థం జరిగిన సంపూర్ణ సమావేశంలో, కార్మిక సమస్యలు, సాంఘిక సేవలు, స్త్రీల హక్కులు, మహిళోద్యమాలు వీటికి సంబంధించిన నివేదికలు ఆమోదించబడినవి.

ఆసియాఖండంలో వ్యవసాయ కూలీలు ఇప్పుడప్పుడే మేల్కొని స్వశక్తిని గుర్తిస్తున్నారనీ ఆసియాఖండంలో ఉన్న లీయట్ డిపన్లిక్కులలో తప్ప మిగతా అన్నిచోట్ల వ్యవసాయం చాలా వెనకబడిఉన్నదనీ, వ్యవసాయ కూలీలలోకంటె, పరిశ్రమలలో పనిచేసే కార్మికులలోనే ఎక్కువ కట్టు సహకారమూ కనిపిస్తున్నదనీ నివేదికలో వ్రాయబడి ఉన్నది

శ్రామిక వర్గం యొక్క స్థితులు సర్వత్రా అధ్వాన్నంగా ఉన్నవి. జీవిత ప్రమాణాలను పెంచడం ప్రముఖకర్తవ్యం. ఆహారము, విద్య, వసతి, సాంఘిక భద్రత వగైరాది జీవితావసరాలకు కొన్ని కనిష్ఠ ప్రమాణాలను సూచించారు ఆయా దేశాలు శ్రామికుల స్థితిగతులను అభివృద్ధి చేయడానికి శాసనాలు ప్రవేశపెట్టవలెనని సిఫార్సుచేశారు. సాంఘికసేవలు, స్త్రీల హక్కులు వీటికి సంబంధించిన నివేదికలు ఆమోదించబడినవి.

(1) సాంఘిక సేవలకు సంబంధించిన వివిధ విషయాలూ స్థితిగతులనుభోగట్టాచేసి సమావారం సేకరించడం; ఇతర దేశాలలో స్థితిగతులు యెలా ఉన్నదీ తెలుసుకుంటూ ఉండడం.

2. వైద్యవిద్యావ్యాప్తి; నర్సులను, మంత్రసానులను అధిక సంఖ్యాకంగా తర్ఫీదు చేయడం.

3 సాంఘిక భద్రతకై పథకాలను అమలుజరపడం.

4. గృహనిర్మాణానికి కొన్ని కనిష్ఠ ప్రమాణాలను నిర్ణయించడం.

5 పట్టణ ప్రాంతాలలోనూ గ్రామసీమలలోనూ పారిశుద్ధ్యం ఇత్యాది పరుతులను అభివృద్ధిచేయడం.

6. నిర్బంధ విద్యావిధానాన్ని విస్తరింపజేయడం.

7. విద్యార్థులచేత నిర్బంధంగా కొంతకాలంపాటు నిరక్షరాస్యులకువిద్యాబోధ చేయించడం.

8. సాంఘిక సౌకర్యాల విషయంలో సాధ్యమైనంతవరకూ, గ్రామసీమలకూ పట్టాప్రాంతాలకూ తారతమ్యం లేకుండా చేయడం"

నౌకారవాణారేట్ల కంట్రోలు చట్టము

ఢిల్లీ, ఏప్రిల్ 1. భారతదేశపు నౌకలరవాణారేట్లను కంట్రోలుచేయు నిమిత్తమైన చట్టమొకటి సెలెక్టుకమిటీచే పరిశీలింపబడినది. సెలెక్టుకమిటీ నివేదికను నేడు ఢిల్లీ అసెంబ్లీసభలో వ్యాపారశాఖాసభ్యుడు మండ్రిగరుగారు ప్రతిపాదించారు. నౌకారవాణా వ్యాపారమునకు సంబంధించిన వివిధ వర్గములతరపు ప్రతినిధులుగల ఒకమండలిని ఏర్పాటుచేయవలెనని సెలెక్టుకమిటీ నివేదికలో సూచింపబడెను. మక్కాకు పోయెడి యాత్రికులకు ప్రతి సంవత్సరము తోచినట్లుగా రేట్లు హెచ్చింపబడుచున్నదనియు, యిట్టి పరిస్థితిని సంస్కరింప వలెననియు తామిజద్దీను ఖానుగారును, అహమ్మదు జాఫరుగారును ఆ నివేదికలో ప్రత్యేకంగా తమ అభిప్రాయాలను పొందుపరచిరి

రబ్బరు ఉత్పత్తి వ్యాపారచట్టము

రబ్బరు ఉత్పత్తి వ్యాపారమునకు సంబంధించిన చట్టము నొకదానిని పారిశ్రామిక శాఖా సభ్యులకు సి. రాజగోపాలాచారిగారు నేడు ఢిల్లీ అసెంబ్లీసభలో ప్రతిపాదించిరి. ఈ చట్టమును పరిశీలించిన కమిటీయొక్క నివేదిక గూడ సభలో సమర్పింపబడెను.

నరేంద్రమండలి నిర్ణయములు

(1వ పేజీ తరువాయి)

ఈ తీర్మానమునకు ఒక్క బికనీరు మహారాజు తప్ప తక్కినవారందరు అనుకూలముగా నుండిరి. జనవరి 29 వ తేదీ తీర్మానమును ప్రజాప్రతినిధి పరిషత్తువారు అంగీకరించేయెడల, ప్రజా ప్రతినిధి పరిషత్తులో నరేంద్రులు చేరుట కిది తగిన సమయమని బికనీరు మహారాజు చెప్పినట్లు తెలియుచున్నది.

ప్రస్తుత చర్చలలో హైదరాబాదు పాల్గొనుటలేదు. ఐనప్పటికి హైదరాబాదు వైఖరి సభలో తెలుపబడెనని తెలియుచున్నది. యూనియను ప్రభుత్వ చిత్రము, ప్రజాప్రతినిధి పరిషత్తు సమగ్ర చిత్రము తమ యెదుటలేనిది తాము ప్రజాప్రతినిధి పరిషత్తులో చేరజాలరని హైదరాబాదువారు అభిప్రాయపడుచున్నట్లున్నది. స్థాయీసంఘ సభ్యులు నరేంద్రమండలి అధ్యక్షుడగు భోపాలు నవాబు నాయకత్వము యెడల ఏకగ్రీవముగా విశ్వాసము వెల్లడించిరని ఒక ప్రతినిధి చెప్పెను.

భోపాలునవాబుగారు కార్యక్రమమును ప్రారంభించుచు రెండు రాయబార సంఘముల చర్చలఫలితములను సభవారికి తెలియజెసిరి. సంస్థానాధీశ్వరులుతమ క్షేమలాభములను రక్షించుకొనుచున్నందువల్ల కొందరు వారు దేశభక్తితో వ్యవహరించుటలేదని చెప్పుచున్నందుకు ఆయన సంతాపము వెలిబుచ్చెను. నరేంద్రుల హక్కులను, గౌరవప్రతిష్ఠలను కాపాడుటకు తాను సర్వశక్తుల కృషిచేయునని వాగ్దానము చేసెను. జనవరి 29 తేదీ తీర్మానమునందలి ప్రధాన సూత్రములను తాము అనుసరించెదరని ఆయన ప్రకటించెను.

తరువాత ఉపన్యసించిన నరేంద్రులు నవనగర్, ఇందూరు, గ్వాలియర్, మెయిహార్, దుంగర్‌పూరు ధోల్‌పూరు ఆల్వార్ సంస్థానాధీశ్వరులు అధ్యక్షుని యెడల విశ్వాసము ప్రకటించిరి. ఆతని బలపరుపవలెనని కోరిరి. త్వరపడి నిర్ణయములు జరుపకుండా కొంతకాలము వేచి చూడవలెననిరి. (అ. ప్రె.

గాంధిజీ సూచన

(1 వ పేజీ తరువాయి)

రాజ్యాలపై దురాక్రమణ జరిపినా అది విచారకరమే. వీరైన ప్రతిసంవత్సరమూ, లేదా రెండు సంవత్సరముల కొకపర్యాయముగాని, మూడుసంవత్సరముల కొకపర్యాయముగాని ఇలాంటి సమావేశమును జరుపుతూ ఉండవలెను. ఆ సమావేశము ఎక్కడ జరుగవలెనూ అంటే భారతదేశములోనే అని నేను చెప్తున్నాను. ఇంతపాటికంగా ఉన్నందుకు మీరు నన్ను మన్నిస్తారనుకొంటాను"

తొలనటు మహాసభలో రేపు ప్రసంగింపవలచితిననియు కాని ప్రతినిధులు కోరినందున నేడే మహాసభకు హాజరైతాను చెప్పదలచిన విషయములు చెప్పితిననియు గాంధిజీ ప్రకటించెను. ఎవరైనా ఏమైనా ప్రశ్నలువేసిన, అట్టిప్రశ్నలకు కూడా ఈరోజునే సమాధానము చెప్పెదనని గాంధిజీ తెలిపెను.

చైనా ప్రతినిధి డాక్టర్ హాల్యూ "ఆసియాసంస్థ" స్థాపన ప్రతిపాదన విషయమై రిమయ్ అభిప్రాయమును తెలుపవలందని కోరుతూ గాంధిజీ నిలా సంబోధించెను" భారతదేశ దివాత్మ, ఆసియా జ్యోతి, ప్రపంచ మహాపురుషుడు."

అంతట గాంధిజీ ఇలా ఉపన్యసించెను "తొలిరోజునుండే ఈ మహాసభకు హాజరుకావలసిందని పండిట్ నెహ్రూ నన్ను కోరియుండెను. కాని నేను హాజరుకాలేకపోతిని. కొత్త వైస్రాయి లార్డు మౌంట్‌బాటెన్ నన్ను రావలసిందని కోరినప్పుడు "రాను" అని అనజాలను. అలా చెప్పటం నా స్వభావానికి విరుద్ధం. నన్ను ఈ మహాసభ జరుగుతూఉండగా ఢిల్లీ తీసుకువచ్చినపేరు రెనడేగని రాజప్రతినిధి అప్పుడే చెప్పివున్నాడు. "నేను మీ బైదీని అయితే పండిట్ నెహ్రూ ఖైదీని. కూడా. ఎంచేతనంటే ఆయన మీ ఉపాధ్యక్షుడుగదా" అని నేను రాజప్రతినిధికి చెప్పియుంటిని.

తన ప్రసంగాన్ని ప్రారంభిస్తూ మహాత్ముడు ఇలాగన్నారు. "మీకు ప్రయోజనకరంగాఉండే సంగతులు ఏమైనా చెప్పగలనా అనే సందేహం నాకు ఉన్నది కాని అది నాకు చాలా ప్రియమైన విషయం. ఉత్తరప్రత్యుత్తరాలద్వారా ప్రపంచంలోని అన్నిప్రాంతాలకూ నేను ఎరుగుదును. కనక ఆసియానూ నేను ఎరుగుదును. అంచేత ఈ మహాసభకు వస్తున్నవారందర్నీ తెలుసుకోవాలనే కుతూహలం సహజంగా నాకు కలిగింది. నిజంగా ఆసియా ప్రజలకిది అత్యంత ప్రధానమైన సంఘటన.

"మనమధ్య శాంతిని ఎలా కాపాడుకోవాలో మనకు తెలియడములేదు. మాలో ఎన్నో అభిప్రాయభేదాలు ఉన్నవి సాగరికతా మార్గాన వాటిని ఎలా పరిష్కరించుకోవాలో తెలియడములేదు. కేవలము మృగప్రాయులై "అరణ్యశాసనము" ననుసరించవలసి వస్తున్నది. ఈ అనుభవాన్ని మీరు మీదేశాలకు తీసుకొని వెళ్ళక ఇక్కడే దాన్ని పూర్తిగా మరిచిపోవాలని మిమ్మల్నందరిని కోరుతూఉన్నాను.

"భారతదేశము స్వాతంత్ర్యాన్ని పొందనున్నది. సర్వస్వతంత్రదేశముగనుండవలెనని కోరుతూఉన్నది. ఒక యజమానిపోయి, ఆ స్థానంలో మరోయజమాని రావడం భారతదేశం సహింపదు. మాకు మేమే యజమానులుగా ఉండదలచుచున్నాము

"అది ఎలాసాధ్యం? మేమే మా యజమానులం ఎలాకాగలుగుతాము? వాళ్ళే తెలియడములేదు. పండిట్ నెహ్రూకు కూడా తెలియదనే నా నమ్మకం నాప్రక్కన కూర్చున్న బాద్షాఖాన్‌కు తెలియదనే నేను నమ్ముతున్నాను మాకు తెలిసిన దంతా ఒక్కటే. మన విధి మనం నిర్వర్తించి ఫలితాన్ని భగవంతునికి వదలివేయాలి. తన భవితవ్యానికి తానే కర్తనని మానవుని అభిప్రాయం. కాని అది పాక్షికసత్యమే. మన సంకల్పములను, కార్యకలాపములను అన్నింటికీకాదని తన కార్యక్రమమునే కొనసాగించుకొనిపోవు శక్తి ఎంతవరకు సాగనిస్తాడో అంతవరకే మానవుడు అతని భవితవ్యానికి కర్త కాగలడు. నేను ఆ శక్తిని అల్లా అనిగాని, ఖుదాఅని గాని, భగవంతుడనిగాని అనను. సత్యం అనే నేను ఆ శక్తిని అంటాను. ఆసియాలోని వివిధప్రాంతాలనుండి ఇచటికివచ్చిన మీరు మంచి స్మృతితో మీ దేశంవెళ్లి బ్రహ్మాండమైన ఆ సత్యశోధనిర్మాణానికి మీ శక్తినంతను వినియోగించి పని చేయాలి"

మెడగాస్కర్ ద్వీపంలో ప్రజావిప్లవం

(1-వ పేజీ తరువాయి)

టెనానారైవ్ (మెడగాస్కర్ తూర్పు తీరంలో ఉంది.) కు 225 మైళ్ల దూరంలో దక్షిణంగా ఉన్న రెండు ప్రాంతాలలో, (యిక్కడే బోరాటం చాలా ఉధృతంగా ఉన్నది.) సోమవారం నాడు ప్రారంభమైన విప్లవం అణచివేయబడింది, అనేకవందలమంది స్వదేశస్థుల ఫ్రెంచివారు అరెస్టు చేశారని, అక్కడి నుంచి వచ్చే వార్తలనుబట్టి తెలుస్తోంది. ద్వీపానికి దక్షిణాగ్రంలో ఉన్న డాఫిన్ రేవుపట్టణం, ఫెయియాంరంట్సో పట్టణాలలో వందలకొలదిగా స్వదేశస్థులను అరెస్టు చేయడం మూలంగా, రగులుతున్న విప్లవాగ్ని చల్లార్చు మొత్తంమీద పరిస్థితి అదుపులోకి వచ్చిందని తెలుస్తోంది.

డియోగోసారజ్ వద్ద ఫ్రెంచి సైనికాయుధాగారంపై స్వదేశీయులు దాడిచేసి మరతుపాకులు, రివాల్వర్లను ఎత్తుకొని పోయారని, యిక్కడ కాపలా ఉన్న చిన్న ఫ్రెంచి సైనికదళం గతి యేమైందో యీ ఉదయంవరకు తెలియలేదని వార్తలు వస్తున్నాయి.

ఫ్రెంచి వలసరాజ్యశాఖ మంత్రిత్వ ప్రతినిధులు అధికారికంగా, యీ తిరుగుబాటు కారణాన్ని విచారించడానికి టెనానారైవుకు వెళ్లారు.

ఈ తిరుగుబాటులో ప్రాణాలు దక్కి బయటపడ్డవారికి, ప్రభుత్వం తరపున సానుభూతి తెలుపుతూ, ఫ్రెంచివలసరాజ్యశాఖామంత్రి, మెడగాస్కర్‌లోని ఫ్రెంచి హైకమీషనరుకు తంతినంపాడు.

ప్రత్యేక ఆంధ్ర మహాసభ

ఏప్రిల్ నెల 4, 5 తేదీలలో చెన్నపట్టణమున వేపేరి, నిడెబ్రోలు రోడ్డు, నెం. 84 న ప్రత్యేకముగ నిర్మించబడిన దేశోద్ధారక మహలులో శ్రీ ఉయ్యూరు కుమారరాజావారి అధ్యక్షతను ప్రత్యేక ఆంధ్రమహాసభ జరుగును. ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారు మహాసభ ప్రారంభోత్సవము కావించెదరు.

4 తే శుక్రవారం ఉదయం 8 గంటకు ఆహ్వానసంఘ కార్యాలయము (చెన్నపురి ఆంధ్ర మహాసభాభవనము వి. పి. హాలు) నుండి దేశోద్ధారక మహలువరకు ఉత్సవము, ఉదయం 9 గంటకు ఆంధ్ర పతాకోత్సవము, (శ్రీ. రామసుబ్బమ్మగారు) మధ్యాహ్నం 3 గంటకు మహాసభ ప్రారంభము, ఆ. సంఘ స్వాగత, అధ్యక్ష ఉపన్యాసాలు, సాయంత్ర 7 గంటకు విషయనిర్ణయసభ, 5 తే శనివారం ఉదయం 8 గంటకు మహాసభ తీర్మానములు అధ్యక్షుని తుదిపల్కులు వందనసమర్పణ, సాయంత్రం 5 గంటకు కాలక్షేపము.

బి. ఇ. డి. కోర్సులో తెలుగు

రాజమండ్రి, మార్చి 30 ప్రభుత్వంవారు రాజమండ్రి ట్రయినింగు కాలేజిలో ఉపాధ్యాయుల తరిఫీదు నిమిత్తము ఏర్పాటుచేయబడిన బి. ఇ. డి. కోర్సులో 1947 జులయినుంచీ తెలుగును బోధించుటకు నిశ్చయించారు.

ఉపాధ్యాయవిద్యార్థులు తెలుగు-లెక్కలు, తెలుగు-భూగోళము, తెలుగు-చరిత్ర, తెలుగు సైన్సు తీసుకొని చదవవచ్చును.

స్వ. వి

(పేజీ 4 చూడుడు)

గ్రీసురాజు ఆకస్మిక మరణం

ఏథెన్సు ఏప్రిల్ 1. హెలైనీస్ వంశపుదైన గ్రీసురాజు - 2 వ జార్జి యివ్వాళ మధ్యాహ్నం 2-30 గంటలకు ఆకస్మికంగా గుండెఆగిపోవడం మూలంగా మరణించాడు. ఇవ్వాళమధ్యాహ్నం, అంగరక్షకుడు జనరల్ మెలాస్, రాజుగారిపడకగది ప్రవేశించగానే రాజు వృత్తిపెంది పడి ఉన్నట్లు చూచాడు వెంటనే డాక్టరుకు కబురుపంపగా ఆయన వచ్చి, గుండెజబ్బు మూలంగా, రాజు మరణించినట్లు గ్రహించాడు.

కొత్తరాజు పట్టాభిషేకం

2 వ జార్జి మరణించిన కొన్నిగంటలకు యివ్వాళ మధ్యాహ్నం యువరాజైన పాల్ గ్రీసురాజుగా ప్రకటించాడు. ఈయనసూచ హెల్లెనిస్ వంశపుడే. ఇవ్వాళ రాత్రి యీయన రాజపదవీ ప్రమాణాన్ని రాజప్రాసాదమందు, మతగురువు సమక్షంలో, స్వీకరించాడు మరణించిన మూడవ జార్జికి యీయన సోదరుడే.

మృతిచెందిన రాజుకు గౌరవపురస్సరంగా, ఏథెన్సులో 60 గుడులలోను గంటలు మ్రోగుతున్న సమయంలోనే జనసమూహంతో క్రిక్కిరిసిఉన్న వీధులనుండా బయలుదేరి, యువరాజుకు తమ నతులర్పించి సన్మానించుటకు గ్రీసు మంత్రివర్గం వల్లింది. గ్రీసు ప్రధాని 88 ఏండ్ల వృద్ధుడు, డిమిట్రియోస్ మ్యూమ్లాస్ తన మంత్రివర్గ రాజీనామాను గ్రీసు రాజ్యాంగ పద్ధతి ననుసరించి రాజుకు అందించగా, నూతన మంత్రివర్గాన్ని యేర్పాటు చేయవలసిందిగ ప్రధానిని రాజు కోరాడు.

కొత్త సంవత్సరాల దీర్ఘ ప్రవాసానంతరం గత సెప్టెంబరు మాసంలోనే జార్జి 3 (మరణించినరాజు) సింహాసనాన్ని తిరిగి చేబట్టగలిగాడు. ఈయన 1922 లో గ్రీసు సింహాసనాన్ని అధిష్ఠించి విక్టోరియా రాణి మనిమనుమడు. ఇవ్వాళ ఉదయం, విద్యాశాఖ మంత్రితోగలిసి పరిపాలనా వ్యవహారాలను చూచాడు. కాని మధ్యాహ్నం భోజనానికి అంత పురానికి వెళ్లేటప్పటికి ఆకస్మికంగా అలసటకు గురియై గ్లాసెడు మంచినీళ్ళుత్రాగి ప్రక్కమీద పరుకొన్నాడు అలాగే మరణించాడు.

అస్మకము

"క్రొత్త ఖాకి నిక్కర్లు టోకుగా అమ్మబడును. వివరములకు: ప్రభాత్ కంపెనీ, తాడిపత్రి"

గుణము - శీఘ్రం - ప్రత్యక్షం

లివర్‌టానిక్ వెంటనే గుణం యివ్వకపోతే కాదు. అది రక్తం లివర్‌ద్వారా ప్రసారమవుతుంటే యధ్రటి రక్తనాళములమీద ప్రత్యక్షంగా పనిచేయాలి. అందుకోసమే, 'లివర్ జ్యూబిలన్టికి లివర్ జెకా' అని డాక్టర్లుచెపుతుంటారు.
Livergen.

మెండయ

రాజమండ్రి మునిసిపాలిటి
1947-1948 సం॥నకు రోడ్డు పనులు.

రాజమండ్రి మునిసిపాలిటీలో రోడ్డు పనులకు 10-4-47 సాయంత్రం 4 గంటల వరకు ఆఫీసు రోజులలో, నిర్ణీతఫారములో తగిన సంతకముదారుచేత టెండర్లు తీసికొనబడును. టెండరు ఫారము, టెండరు షరతులతో సహా, వివరములు గల టెండరు నోటీసుకు రు 1/- చెల్లించి దగిన సంతకము దారుమండి పొందవచ్చును. హాజరైన టెండరుదారులయెదుట టెండర్లు 10-4-47 నేది సాయంత్రము 4-30 గంటలకు తెరవబడును. పనుల యెస్టిమేటు సుమారు రు 90,000/-లు.

ఎం. ఏ రహమాన్,
కమీషనర్.

LEPROSY & LEUCODERMA
Acute or chronic - partial or all over the body treated successfully by our safe sure world - wide reputed Herbal home - treatment in four weeks Particulars on request Please Correspond in English.
KAMALA WORKS (A. P.)
Panchpota Bengal.

ఆలస్యమైన బహిష్టు!
ఆందోళన చెందకుము. "హి స్టారిన్" బిళ్లలు వాడినచో, ఒకరోజులో చక్కపడుతుంది. వెల రూ 2/- మాత్రమే పోస్టు ఖర్చు వేరు.
BIMAN CHEMICAL WORKS
115/8, Cornwallis Street Calcutta,

DIAMOND READY DYERS
Dye your clothes at home at cheap cost in fast and shining colours of Blue Pink Salmon Green Red Yellow Lavender Chocolate Violet and black Any 11 cakes by V P of Rs. two only.
DIAMOND SOAP Co., Kalyan.

గనేరియా మిక్చర్
పెగరోగమంతు గ్యారంటీగా బుత్తువు
ఫీ 1-8 రు 3-0-0.
రుద్రా మెడికల్ హాల్, తెనాలి.

మీకు 'ఆస్పిరిన్' అవసరమైతే — ఒక Alasil
Aspirin with a Difference
దాని ప్రత్యేకతను గమనించండి!

"అలసిల్"ను తలనొప్పి, వడిశెలు, పళ్లనొప్పి, నెరమొలబోటు, కీళ్ళనొప్పులు, తుంటినొప్పి వడిమునొప్పి, కొంతకాలమునకు తిరిగి వచ్చు నొప్పులు, నిద్రలేకపోవుట, ఆమ్లపిత్తమువలన గుండెల్లో పయువ జబ్బులు మొదలగు వాటికి వాడవలెను.
అన్ని కెమిస్టులవద్దను. మందుపాములలోను దొరకును.

అలసిల్ బిళ్లలు ప్రసిద్ధిపొందినవనియు, ప్రముఖ వైద్యులు, దంత వైద్యులు మొదలు విస్తారముగ వాడుచున్నారనియు అవి ఆస్పిరిన్‌తో తయారైనవనియు ప్రజలందరికు తెలిసియున్నదే కాని అవి తయారైనవనియు ప్రజలందరికు తెలియదు. "ఆస్పిరిన్"తో "అలసిల్"ను పోలి చెలుపుపరచలేని, ఆహారకోశమునకు ఇబ్బందిలేనివి యనియు, అమ్లమును హరించునవియునై వైద విధానమునందు మూలిక పరిణామము పొందియున్నది.
"అలసిల్" లోని 'ఆస్పిరిన్' మూలముగ కొన్నిరకాల నివారించుటయేగాక, అనేక యితర ఉపయోగములనుకూడ కల్గియున్నది
ప్రచారమొందిన ఈ "అలసిల్" లోగల యితర రసాయనిక పదార్థములవలన కలిగియే నొప్పిని తప్పక నివారించును ఆహారకోశమునకు ఇబ్బందిని కల్గించి, తీవ్రశక్తిని వ్యర్థపరచని, అస్థ పిత్తమును హరించి, ఏ పాయముగ పనిచేయును.
'ఆస్పిరిన్'తో తయారైన కొత్తరకపు మందు

తయారీదారులు:
గ్రహామ్సు గ్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
పో. బా.-1205. మద్రాసు.
మరియు బొంబాయి. కరాచీ. కలకత్తా.

ఆరోగ్యమునకు రాజమార్గము

Mepacrine-Boots

మలేరియాను జయించును

మలేరియాల్ల మరణములు, దైన్యము ఆనారోగ్యము సంభవించి ప్రతి యేడు లక్షలకొలది కుటుంబములకు తీర్చలేకపోవుట నిరుద్యోగము, మంచి అవకాశములు తప్పిపోవుట, భగ్నజీవితములు యేర్పడును

అయితే ఇప్పుడు మలేరియా నివారింపదగలదు.
మలేరియాను జయించు క్రొత్తగోల్డ్ లేబిల్లను గురించి మీ డాక్టరు నడుగుడు. అని చెప్పగ. తీసికొనుట సులభము. బుద్ధి బలమునకుగాని శరీర పటుత్వమునకు గాని చెరుపుచేయవు.

దాన్ని గురించి మీ డాక్టరు నడుగుడు.
పెద్ద కెమిస్టులందరివద్ద దొరకును.
DISTRIBUTED BY
BOOTS PURE DRUG CO. (INDIA) LTD.
MANUFACTURED BY: BOOTS PURE DRUG CO. LTD., NOTTINGHAM ENGLAND.
BG/IM

ఉత్తమ వైష్ణవ మత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
పాల్కురికి సోమనాథకవి రచించిన ఉత్తమ ద్విపద కావ్యము. డా॥ చిలుకూరి నారాయణరావుగారిచే పరిష్కరింపబడినది. వీరశైవ, పురాతన, వాద మహిమ, పర్వతములను అయిదు ప్రకరణములును ఒకే సంపుటమున గలవు. ఇంత నిర్దుష్టముగ ఈ గ్రంథము నిదివర కెవ్వరును ప్రచురించి యుండలేదు. నారాయణరావుగారు రచించిన అమూల్యమైన వీకకూడ కలదు.
ఆంధ్రగ్రంథమాల పో. బా. 212, మద్రాసు.

ఇండియన్ బ్యాంకు లి.
మదరాసు

హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను యిపుడు సీజన్ డిపాజిట్లు రు 10,000/-లు అంతకు పై మొత్తములకు, మూడు మొదలు ఐదు నెలలవరకు దిగువ వడ్డీరేటుకు తీసికొనబడును

3 నెలలకు సాలుకు 2¼%
4,5 నెలలకు ,, 2½%

అట్టువంటి డిపాజిట్లు 1947 సెప్టెంబరు 30 వ తేదీ తరువాత నిలవవుండ నీయబడవు

ఎస్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి

సరసిన కెంద్రుకలు పోగొట్టుకోనండి
(గవర్నమెంటు రిజిస్టర్డ్)

రంగుతో కాదు మా ఆయుర్వేదీయ పరిమళ తైలము మీ తెంబట్టును స్వాభావికమైన వర్ణదనముగలదిగా జేసి మరల నెన్నటికి తెల్లపడ కుండచేయును మెదడు దౌర్బల్యమును చికాకు తలనొప్పి మున్నగునాని కుదుర్చును దృష్టి పాటవమును పెంపొందించును నమ్మకము లేదనో మీ రొమ్ము వానను చేయుటకు పూచీ కొర్దిగా పెరవునదో పెల రు 2 8 0 ఇంకను యెక్కువగా వెరస్తే 3 8 0 అంత వెరస్తే 5 0 0

Din Rakshak Aushdhalaya
P O Katri Sarai (Gaya)

పూర్వ కాలపు చికిత్స



మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్సు
దాదా అండ్ కంపెనీ,
86, నైనియప్పనాయక్ వీధి, పి టి మద్రాస్

యునైటెడ్ కమర్షియల్ బ్యాంకు లిమిటెడ్.
2, రాయల్ ఎక్సుచేంజి ప్లేస్, కలకత్తా

చెల్లించిన మూలధనము
రు 2 కోట్లు
రిజర్వు ఫండు
రు. 17½ లక్షలు.

జి డి బిర్లా
చేర్మన్
బి టి తాకూర్
జనరల్ మేనేజరు

బ్రాంచీల నదరకా గ్రామ
మద్రాసు (మెయిన్) హెడ్ కార్యాలయ
బెంగుళూరు కోయంబత్తూరు మదురై
కరైకుడి పుదుక్కోట సైదాపేట
రీజియనల్ మేనేజరు
శ్రీ కే ఆర్ కే అయ్యంగార్
310 11 బి గిరెబండీ మదరాసు

అన్నిరకముల ఎక్స్ఛేంజి లావాదేవీలు క్రెడిటు మొక్కయ్యరీలు నిర్వహించుటకు సమర్థమైన బ్యాంకు

INVEST IN OUR 3 YEARS Cash Certificates

UC 6

నూనె మిల్లులలో అగ్ని ప్రమాదం
లక్షన్నర రూపాయల నష్టంఅని అంచనా

నంద్యాల, ఏప్రిల్ 1 ఎలిశెట్టి కొండయ్య చెట్టిగారి శ్రీ సత్యనారాయణ ఆయిల్ మిల్లులు గత రాత్రి అగ్ని ప్రమాదానికి గురి అ యా యి రి ఆ యి లు ఎక్స్పెల్లర్లూ, వేరుశనగ, వేరుశనగపిట్టు నిప్పులకొన్ని దగ్ధమైపోయాయి దాదాపు లక్షన్నర రూపాయలు నష్టం కలిగివుంటుందని అంచనా వేస్తున్నారు స్వ వి

ఉపాధ్యాయుల సమ్మె నోటీసు ఉపసంహారం

బందరు, మార్చి 31 గుంటూరు డివిజనల్ ఇన్స్పెక్టర్ (ఆఫ్ స్కూల్స్) గారి జోక్యంవల్ల స్థానిక హిందూ హైస్కూలు ఉపాధ్యాయులు సమ్మె నోటీసును ఉపసంహరించుకొని నేడు పాఠశాలకు హాజరైనారు ఇన్స్పెక్టరుగారి జోక్యంవల్ల న్యాయం జరుగుతుందని ఉపాధ్యాయులు ఆశించుకున్నారు స్వ వి

కర్నూలు కూరగాయల దుకాణాలవారి సమ్మె

కర్నూలు, ఏప్రిల్ 1 స్థానిక మునిసిపాలికీ వారు పన్నులు ఎక్కువ వేయడం వల్ల కూరగాయల దుకాణాలవాళ్ళు సమ్మె చేస్తున్నారు తమ ఇబ్బందులు తీర్చవలసినదని అధికారులను కోరుతున్నారు

మంత్రుల సంచారం

మంత్రి హెచ్ సీతారామరెడ్డిగారు 3 తేదీ మదరాసు విడచి 4 తేదీ ఆదోని, కోసిగి, యమ్మిగనూరు, 5 ఆలూరు మొలగవల్లి, హాలహర్వి, 6, 7, బళ్లారి చూచుకొని 8 తేదీ మదరాసు చేరుదురు

చెరువులో చేపలుపట్టే విషయమై కొట్లాట

బందరు, మార్చి 31 చల్లపల్లి జమీందారికి చెందిన పెదప్రోలు గ్రామ చెరువులో చేపలు పట్టుకొనే హక్కు విషయమై వచ్చిన తగాదా మొన్న 27 న కమ్యూనిస్టులకూ, జమీందారు పక్షంవారికి మధ్య కొట్లాటగా పరిణమించింది రిజర్వు పోలీసులు సమయానికి వెళ్లి ఉభయ పక్షాల పైనా లాఠీచార్జి చేశారు పార్టీలు చెదిరిపోయాయి కమ్యూనిస్టులు పార్టీ ఆఫీసు వద్ద కూడి, మండవ సీతారామయ్య ఇంటిమీదికి పోయి, ఆయన ఇల్లూ తోటందువల్ల తలుపులు వేసిఉండగా పగలగొట్టి లోపల జొరబడి, గర్భవతి అయిన ఆయనభార్య రంగనాయకమ్మనూ, మరొక బంధువురాలినీ బాదారనీ, అక్కణ్ణించి పడుతూ, బజారులో నాదెళ్ళ రామకృష్ణయ్యను పట్టుకుకొట్టారనీ తెలుస్తున్నది దెబ్బలుతిన్న ఆమెను బందరు ఆస్పత్రిలో చేర్చారు తప్పించుకుతిరుగుతున్న 62 మంది కమ్యూనిస్టులలో ఇప్పటికి 30 మంది దొరికారు పెదప్రోలులో రిజర్వుఘాటును ఒక నెలరోజులుపాటు ఉంచడానికి నిశ్చయమైంది (స్వ వి)

నిజాం సంస్థానానికి కేంద్రప్రభుత్వసహాయం
బియ్యం, గోధుమలూ సరఫరాచేసే ఏర్పాటు

హైదరాబాద్ (దక్కన్), మార్చి 31 నిజాంప్రభుత్వ ఆహారశాఖ మంత్రి శ్రీ ఎంగల వెంకటరామారెడ్డి, కార్యదర్శి రజయ్యనీన్ ఇటీవల ఢిల్లీ వెళ్ళి, భారతప్రభుత్వ ఆహారశాఖ ఛ్యుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారిని సందర్శించి, తమ సంస్థానంలో ఆహారకొరత స్థితిగతులు విన్నవించుకొన్నారు దానిమీదట భారతప్రభుత్వం వారు సంస్థానానికి లక్షటన్నుల బియ్యం, 50 వేల టన్నుల గోధుమలూ సప్లయి చేయడానికి ఒప్పుకొన్నారని తెలుస్తున్నది

నిజాంసంస్థాన శాసనసభ

హైదరాబాద్ (దక్కన్) మార్చి 31 నిజాం సంస్థాన నూతన శాసనసభ ప్రథమ సత్రమ సమావేశం నేడు నవాబ్ మోయిన్ నవాజ్ జంగ్ బహద్దర్ అధ్యక్షతను ప్రారంభమయింది (ఈ సభ లాంఛన ప్రారంభ సమావేశం ఫిబ్రవరి 17 న జరిగింది)

మొదట ఆర్థికమంత్రి నవాబ్ లియాకత్ జంగ్ బహద్దర్ ప్రమాణ స్వీకారం చేశారు

ఆహారపరిస్థితి విషయమై చర్చించేందుకు రెండు అత్యర్థ మెంట తీర్మానాలు ప్రతిపాదించుటకు నోటీసులురాగా, ఆహారమంత్రి పింగల వెంకటరామారెడ్డిగారు సమాధానం చెప్పినమీదట అధ్యక్షుడు వాటిని నిరాకరించారు

రెవిన్యూమంత్రి డబ్ల్యు ఎ గ్రిగ్సన్ శాసనసభ ఉపాధ్యక్షుడుగా ఒకరిని ఎన్నుకోవాలనీ, వారికి మాసానికి యా 500 వేతనం నిర్ణయించాలనీ ఒకతీర్మానం ప్రతిపాదించారు ఇంకా కొన్ని బిల్లులు ప్రతిపాదితమైనాయి

అడవులను పోషించి రక్షించవలసిన అవశ్యకత
డా॥ రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

డేరాడూన్, మార్చి 31 'భారతదేశ మందంతట అడవులున్నవి వానిని బాగుగా నిర్వహించుట బ్రహ్మాండమైన పని వానిని బాగుగా నిర్వహించుటలో గల యిబ్బందులుకూడ బ్రహ్మాండమైనవే ఈ పనిని నిర్వర్తించుటకు శాస్త్రజ్ఞానము, శిక్షణపొందుట మాత్రము చాలవు ఉత్సాహము వుండవలెను' అని వ్యవసాయ శాఖసభ్యుడు డా॥ రాజేంద్రప్రసాదుగారు డేరాడూన్ పారెస్టు కాలేజివార్షిక పట్టప్రదానసభలో ఉపన్యసించుచు చెప్పిరి అటవులవల్లకలుగుప్రత్యక్షపరోక్షప్రయోజనములను డా॥ రాజేంద్రప్రసాద్ గారు వివరించిరి నిత్యకృత్యములకు కావలసిన కలప, వంట చెరుకు బొగ్గు, కందమూల ఫలాదులు ఓషధులు చిత్రవిచిత్రమైన రంగులు ప్రత్యక్షముగా లభించుచున్నవని, పరోక్షముగాఅనివర్ష మనకు కారణమై వ్యవసాయమునకు దోహదమొసంగుచున్నవని ఆయన చెప్పెను వానిని సరిగా పోషించి రక్షించకపోయినను కొట్టవేసినను కలుగు నష్టమును ఆయన వివరించెను కనుక ఈ అడవులను పోషించి రక్షించుట ప్రభుత్వముఖ్యకర్తవ్యమని ఆయన చెప్పెను భారతదేశములో ఎడారిప్రాంతము హెచ్చుచున్నట్లు కనబడుచు ఒకపటమును రెండురోజుల క్రిందట తనకు చూపించిరని చెప్పెను, ఇందుకు కారణమేమో కనుగొనవలెనని అడవులను కొట్టివేయుటే కారణమైన యెడల అట్లు జరుగకుండ చేయు చర్యలను శీఘ్రముగా గైకొనవలెనని చెప్పిరి ఎడారులుహెచ్చుచున్నందుకు కారణము బహుశః అడవులను కొట్టివేయుట యేయై యుండునని ఆయన చెప్పెను

ఈ సమస్యలను విచారించి, ఒక పథకమును వేసికొని వానిని పరిష్కరింపవలసియున్నదని శాస్త్రజ్ఞానము సంపాదించిన ఆటవిక కళాశాల విద్యార్థులు తమ జ్ఞానమును అడవులను పోషించి రక్షించుటకు ఉపయోగింపవలెనని డా॥ రాజేంద్రప్రసాద్ గారు ఉద్బోధించిరి (అ ప్రె)

వరకట్నాల నిరోధశాసనం
బొంబయిశాసనసభలోచర్చ

బొంబాయి, మార్చి 31

వివాహాల సందర్భంలో వరకట్నాలు తీసుకొనే ఆచారాన్ని ఈ రాష్ట్రంలో నిరోధించేందుకని ప్రతిపాదింపబడిన ఒక బిల్లుపై ఇవ్వాళ ఈ రాష్ట్ర శాసనసభలో చర్చ ప్రారంభమయింది

ఈ బిల్లు ప్రకారం కట్నం తీసుకొనే ప్రతివారూ మూడు మాసాలవరకూ ఖైదుకు గానీ, జరిమానాకు గానీ, రెండింటికీ గానీ పాత్రులు కట్నమిస్తామనే వారుకూడా ఒక నెల జైదుకుగానీ జరిమానాకు గానీ పాత్రులు స్త్రీలకు ఈశిక్షలు చెల్లనేరవు బిల్లుపై జరిగిన చర్చలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక స్త్రీ కట్నంవిషయంలో స్త్రీలకు కూడా శిక్షలు ఉండవలసినదే నని వాదించింది

ఆసియా దేశీయుల యువకుల సభ

న్యూఢిల్లీ మార్చి 31 ఆసియా దేశీయులలో యువజనాధ్యక్షము కార్యకలాపములను సమన్వయముచేయు ఉద్దేశ్యములతో నేడు ఆసియాదేశముల సభకు పంపిన యువ ప్రతినిధులు సభచేసిరి అఖిల యువజన కాంగ్రెసు ఉపాధ్యక్షుడు సర్దార్ హర్ బాయ్ సింగ్ అహ్లువాలియా గారు అధ్యక్షత వహించిరి ఆసియా దేశముల యువజనులకు సన్నిహిత సంబంధ మేర్పరుచుటకు ఒక కమిటీ నేర్పరుప సభవారు సంకల్పించిరి ఈ కమిటీ ప్రధాన కార్యస్థానము ఢిల్లీలోవుండును ఆసియా దేశముల యువజన సభను సమావేశ పరిచి తద్వారా ఆసియా యువకులకు సన్నిహిత సంబంధ మేర్పరుచుట ఈ కమిటీ ఉద్దేశ్యమై యుండును (అ ప్రె)

దక్కన్ సంస్థానాల ప్రాంతీయ కౌన్సిల్ వారు 30-వ శ్రీ మాధవరావు బాగల్ అధ్యక్షతను సమావేశమై షష్ అడ్డుల్లా లేని సమయంలో డాక్టరు పట్టాభి సీతారామయ్యగారిని ఆట్టింగు ప్రెసిడెంటుగా ఎంచుకొనుటకు అంగీకరించారు

ఆంధ్రపేపరుమిల్సు

మార్చి 26 వ తేదీనుండి ఆంధ్ర పేపరు మిల్సు (రాజమండ్రి) మూసివేయబడిన వనియు, మిల్లు పరిపాలన సరిగాలేదు గనుక ప్రభుత్వంవారు వశంచేసుకోవాలని యు కోరుచు, మదరాసుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సర్ ఎస్ వి రామమూర్తి గారికి శ్రీ అంగజాల వెంకటేశం, బి సదానందమూర్తిగార్లు 31 వ తేదీన విన్నపం దాఖలుచేసిరి

పట్టణ వార్తలు
మంత్రివర్గంలో రాయలసీమ ప్రాతినిధ్యం

చెన్నపట్నం, ఏప్రిల్ 1 కల్లూరు సుబ్బారావు, నీలం సంజీవరెడ్డి, టి కె టి ఎస్ ఆర్ తాతాచారి, ఎన్ రంగారెడ్డిగార్లు నిన్నను ప్రధాని ఓ పి రామస్వామిరెడ్డియారును కలుసుకొని, మంత్రివర్గంలో రాయలసీమకు అధికప్రాతినిధ్యం అవసరమని కోరినట్లు తెలుస్తున్నది ఈ విషయమై హైకమాండుతో సంప్రతించి, వారి సలహాప్రకారం చేయవలసిందిగా చేస్తానని రెడ్డియారు చెప్పారని తెలుస్తున్నది

ఉద్యోగుల మార్పు

రియజుద్దీను అహమ్మదు ఐ సి ఎస్ గారు హోస్పేట సబుకలక్టరుగాను, టి కె శంకర వడివేలు ఎ ళ్లెగారు రిజెన్యూ బోర్డు అసిస్టెంటు కార్యదర్శిగను, ఖాసా, యూసఫ్ఆలీ సయ్యదుగారు తూర్పు గోదావరిలో పి ధనరాజులు నాయుడుగారు కడపలో జిల్లా పోలీసు సూపర్నింటులుగను, ఖా బ, వై మ రోసా సాహేబుగారు మదరాసు డిస్ట్ పోలీసు సూపర్నింటుగను నియమింపబడిరి

బిరుదు విసర్జన

రావుసాహేబు డి శ్రీమన్నారాయణ చౌదరిగారు, గుంటూరు మాజీ పట్టణకు ప్రాసిక్యూటరు తమ బిరుదును విసర్జించినట్లు గవర్నరుగారికి లేఖవ్రాసిరి

ఉపాధ్యాయుల రాయబారం

ప్రాథమిక ఉపాధ్యాయుల రాష్ట్రీయ సంఘ (ఫెడరేషను) తరపున వి రామస్వామి గారును తేరాకరును విద్యాశాఖ మంత్రిగారిని 31 తేదీ దర్శించి యిటీవల జరిగిన సభా తీర్మానాలలోని యిబ్బందులన్నింటి గూర్చి తెలిపిరి తీర్మానాలలో నొకటి, ఏప్రిలు 1 నుండి సమ్మెచేయాలని గలదు

కార్మికనాయకుని రాజీనామా

మదరాసు ప్రభుత్వంవారు సమ్మెకట్టులను హర్తాలు మిలిటరీ సహాయంతో అణచివేయుచున్నారు గనుక, తాను మదరాసు మోటారు డ్రైవరుల సంఘ కార్యదర్శి పదవికి రాజీనామా నిస్తున్నానని ఎం సీతారాం నాయుడుగారు రాస్తున్నారు

మదరాసు మహాజనసభ

మదరాసు మహాజనసభ కార్యవర్గం ఎన్నికకు 30 తేదీ జరిగిన సభలో "ఇది వరకు జరిగినదాన్ననుసరించి న్యా॥ బయర్సుగారు తిరిగి మదరాసు హైకోర్టు జడ్జిగా రావడం అనుచితమని తలంచి, వారు రాకుండా తగు యేర్పాట్లు చేయమని రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలను, చీఫ్ జస్టిసుని ఇండియా మంత్రిగారిని యీ సభవారు కోరుచున్నారని" ఏకగ్రీవంగా తీర్మానించబడెను కార్యవర్గ సభ్యులుగ బి జగన్నాథదాసు, కె ఎన్ జయరాం, వి పదానందు, కె హనుమంతరావు, వి దామోదరరావు, మోహనలాలు మోహతా, టి వి రాఘవాచారి, ఆర్ వెంకట్రామను, ఎ ఇ రాఘవచెట్టి, టి తిరువెంగడంగార్లు ఎన్నుకొనబడిరి (అరవవారు 7 గురు, తెలుగువారు 7 గురు ఉండుట కంగీకారం కుదురుటచే పైవారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిరి ట్రస్టీలుగ సామి వెంకటాచలంచెట్టి, ఎ వి రామరావుగుప్తగార్లు, కోశాధికారికి సుసర్ల సూర్యప్రకాశరావుగారు ఎన్నుకోబడిరి

ఆంధ్రమహాసభ ప్రత్యేక సమావేశము

చెన్నపట్నం, ఏప్రిల్ 1 ఆంధ్రమహాసభ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ వి పున్నయ్యశాస్త్రిగారు ఈవిధంగా ప్రకటిస్తున్నారు

యీనెల 4 5 తారీఖులలో ఇక్కడ జరుగబోయే ప్రత్యేక ఆంధ్రమహాసభ అతి ప్రాముఖ్యసమయమందు సమావేశము కానున్నది ఈ నెలలోనే ప్రజాపరిషత్తు సభలో భాషాప్రయుక్తరాష్ట్ర విభజన సమస్య ప్రధానస్థానము వహించబోవుచున్నది ముప్పదిసంవత్సరములుగా ఆంధ్రులు ఆందోళనజరుపుచున్న ఆంధ్ర రాష్ట్రసిద్ధికై యడతెగని కృషిచేయుటకు యిది సరియైనతరుణము

ఆంధ్రులు వేనకువేలుగా యీ సభకు దయచేసి సభను జయప్రదముగా సాగించి మన కోర్కెను అఖిలభారత సమస్యగా చేయ ప్రార్థించుదున్నాన

ఆంధ్రమహాసభ కార్యవర్గసభ 3-వ తేదీన చెన్నపురి ఆంధ్రమహాసభా భవనంలో సాయంత్రము 3 గంటలకు జరుగును విషయనిర్ణయసభ 4 వ తేదీరాత్రి సభామందిరములోనే సమావేశమగును ఆంధ్రమహాసభ నియమావళి ప్రకారము స్థాయీసంఘసభ్యులే విషయనిర్ణయసంఘ సభ్యులుగావుందురు వివిధజిల్లాల సంఘ సంభ్యులు మహాసభకు ప్రతినిధులుగా ఉందురు ఖాళీగాఉన్న ప్రతినిధిస్థానములూరించి యేర్పాట్లు కార్యవర్గము వారు 3 వ తేదీ సభలో నిర్ణయింతురు

దక్షిణాఫ్రికా సమస్య
రాజుగారికి విజ్ఞప్తి
బ్రిటిషు విద్యార్థుల విన్నపం

లండన్, మార్చి 31 ఇంగ్లాండులోని 58 కాలేజిలకు విశ్వవిద్యాలయములకు చెందిన 6,500 మంది ఆంగ్లవిద్యార్థులు సంతకములుచేసి రాజుగారిభవనమైన బకింగ్ హాం రాజమందిరమువద్ద ఒక విన్నపమును సమర్పించిరి దీనిలో సంతకముచేసినవారిలో బ్రిటిషు ప్రధాని అట్లీగారి సోదరియగు మిస్ మేరీ అట్లీకూడా సంతకముచేసెను ఇదివరలో దక్షిణాఫ్రికాలోని కేప్ టవున్ లోని విశ్వవిద్యాలయమునందు ప్రొఫెసరుగా పనిచేసియుండిన ప్రొఫెసర్ లాన్సిలాటు హోగ్గనుగారును బిషప్ కార్నీగారును యిందులో సంతకములుచేసిరి,

బ్రిటిషు కార్మికసమితికి చెందిన యీ విద్యార్థులు దాఖలు చేసిన యీ విన్నపములో యిలా వ్రాసిరి

బ్రిటిషు దక్షిణాఫ్రికాలో తెల్లజాతుల వారికిని, యూరోపియన్లు కానట్టి యితర జాతులవారికిని హక్కు సౌకర్యముల విషయములో వ్యత్యాసభావము చూపబడుట అక్రమము నల్లజాతుల వారికి శాసనసభలలో ప్రతినిధులుగా తెల్లజాతివారే ఎన్నుకోబడు చుండుటఅన్యాయము కాలేజీలలో కూడా యీ పక్షపాతభావము చూపబడుచున్నది మీ సామ్రాజ్యంలో చేరిన యీ అధినివేశ రాజ్యమందు యిట్టి అక్రమ పరిపాలనము జరుగుచున్నది

బ్రిటిషు ప్రజలకందరికి సమానహక్కు స్వాతంత్ర్యము లుండవలె ననెడి మీ పరిపాలనా సిద్ధాంతమున కిది వ్యతిరేకముగా నున్నదని బ్రిటిషు సామ్రాజ్యాధీశులైన మీరు దక్షిణాఫ్రికాలో ఒక ప్రకటన బాహాటంగా చేయవలెనని కోరుచున్నాము

ఆయా కాలేజీలలో యీ విషయమై విద్యార్థులు విరివిగా చర్చించిన ఎమ్మట యీ విజ్ఞప్తిని సమర్పించడమైనది

భారత కార్యదర్శి సర్వీసుల పరిసమాప్తి
తేదీ నిర్ణయించు ప్రకటన జరుగనున్నది

లండన్, ఏప్రిల్ 1 ఈస్టరు సెలవుల యనంతరము ఏప్రిల్ 17 తేదీన పార్లమెంటు సమావేశమైనతరువాత భారత కార్యదర్శి అధీనమననున్న ఉద్యోగ శాఖలను అంతముచేయు విషయమై కామన్సుసభలోను, న్యూఢిల్లీలోను ఏకకాలమున బ్రిటిష్ప్రభుత్వ ప్రకటన జరుగునని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటన్ తెలుపుచున్నాడు

భారతదేశములో ఇండియామంత్రి అదీనమననున్న ఉద్యోగశాఖలను అంతము చేయుటకు ప్రకటనలో ఒక తేదీ నిర్ణయింపబడునని అభిజ్ఞులగు రాజకీయవర్గములవారు చెప్పుచున్నారు ఆతేదిన ఈ సర్వీసులు బ్రిటనులో అంతముకావు 1948 సం॥ జూన్ లో అధికార సంక్రమణ జరుగు వరకు అవి యుండును 1948 సం॥ జూన్ కు పూర్వమే భారతదేశములో ఇండియా కార్యదర్శి సర్వీసులు అంతము చేయబడునని అనుకొన్నారు

అధికారము బ్రిటిషువారి చేతులనుండి భారతీయుల చేతులలోనికి మారనుండుటచే భారతదేశమునందలి భారత కార్యదర్శి సర్వీసుల విషయమై ప్రకటన చేయవలెనని బ్రిటనునుండి భారతదేశమునుండి ఒత్తిడి హెచ్చుచున్నది తమ భవిష్యత్తు విషయమై ఇండియా యందలి సర్వీసులకు చెందినవారు ఆదుర్దా జెందుచున్నారని, పరిహారము మున్నగువాని విషయమై ఏదో ఒక ప్రకటన జరుగునని వారు ఆతురతతో వేచియున్నారని రాజకీయవర్గములవారు సంపూర్ణముగా గ్రహించుచున్నారు

(అ ప్రె)

రైల్వే రాకపోకలు
ఏప్రిలు 1 నుండి మార్పు

మద్రాసు, ఏప్రిల్ 1 ఏప్రిలు 1 తేదీ నుండి రైళ్లవేళలు యీ దిగువరీతి మారినవి

	వచ్చువేళ	పోవువేళ
బొంబాయి మెయిలు	సా 8-20	ఉ 7-40
బొంబయిఎక్స్ప్రెసు	ఉ 6 50	సా 7 45
కలకత్తా మెయిలు	సా 6-20	ఉ 10-20
వాల్తేరుప్యాసెంజరు	ఉ 8-40	సా 7-05
కుర్దా ప్యాసెంజరు	సా 6 40	ఉ 11-40
బెంగుళూరు మెయిలు	రా 9 0	ఉ 6-5
,, ఎక్స్ప్రెసు	సా 1 30	ఉ 9-0
డిల్లీ ఎక్స్ప్రెసు	ఉ 7-55	సా 7-25
నీలగిరి ఎక్స్ప్రెసు	రా 8 0	ఉ 7-5
మాంగళూరు ,,	సా 7-0	ఉ 7-20
కోచిను ,,	సా 4 40	ఉ 10-10
కొణిగుంటప్యాసెంజరు	సా 5 35	ఉ 9-48
బెంగుళూరు (1) ,,	ఉ 7 40	రా 9 0
బెంగుళూరు (2) ,,	రా 9 25	ఉ 535
రాయిచూరు ,,	ఉ 9-0	సా 4-25

GALVANIZED SHEETS PLAIN & CORRUGATED

THE STEEL CORPORATION OF BENGAL LTD.
MANAGING AGENTS BURN & CO 12 MISSION ROW CALCUTTA

మిక్కిలిఉల్లాసముగానుండును
Cremaffin

క్రెమాఫిన్ పారాఫిన్ ద్రవముతో చేసిన మెగ్నీషియా యొక్క మీగడవంటి యెమల్షన్ ఇది మలబద్ధకము, అజీర్ణము, అమ్లము మున్నగు వానిని సరిచేసి, ప్రేగులను శుభ్రపరచును పిల్లలకు యిష్టముగా నుండును

మీ కెమిస్టువద్ద గాని డీలరువద్ద గాని లభించును

Distributed in India by
BOOTS PURE DRUG CO (INDIA) LTD
BG/147

కంట్రోలుధరలకు పౌంటెన్ కలాలు

అరిగిపోని పాలిటగల పరిక్రొత్త రీతిలో రంగు రంగుల కలాలు యు యస్ ఏ తయారు కృష్టికి పూచీ గోల్డుప్లేటెడ్ పాతో వెల రు 5 8 0 సుపీరియర్ రు 6 8 0; మంచిది రు 7 12 0 14 క్యా సాలిడ్ గోల్డుపాతో రు 8 8 0 మీడియం రు 10-క్యా0; మంచిది రు 13 8 0 ఎక్స్ట్రా గోల్డుప్లేటెడ్ పాతో రు 0 8 0 మేలురకం రు 1 ర0 14 క్యా గోల్డు రు 6 0 0 పోస్టేజి 0 12 0 ఒకేసారి రు 100 అంతకుపై ఆర్డర్లకు 12½% కమిషను అంగ్లములో వ్రాయుడు

YOUNG INDIA WATCH CO, P B 6744 (A P) Calcutta

ఉచితము ఉచితము



ఆటోమటిక్
అరుగుళ్ల పిస్తోలు
లైసెన్సు అవసరం లేదు.

నాటకాలు, సినిమాలకు, ఆపాయ సమయములలో దొంగలను భయపెట్టడానికి మంచి వుపయోగకరము ప్రేల్చినపుడు పొగ, మంటలు వచ్చును నిజమైన రివాల్వరు వలె వుంటుంది

సైజు 7½" × 4" తూకము 15 ఔన్సులు ఖరీదు రు 8/- ఒక డజన్ గుండ్లు (అలారం డిన్కు) ఉచితము అదనపు ఒక డజన్ గుండ్లు రు 2/- స్పెషల్ కాపర్ అక్సిడైజ్డు నెం 666 రు, రు 10/- అదనము రు 1/2/-లు ప్రతి ఆర్డరుతో రివాల్వరు పూనె బుడ్డి ఉచితము నచ్చకపోతే ఖరీదు వాపసు జాబులు ఇంగ్లీషులోనే వ్రాయాలి 2 (2-46)

IMPERIAL CHAMBER OF SCIENCE,
(A P M) P B 61, (LAHORE)

ఆంధ్రపత్రిక
సర్వజిత్తు సంవత్సరాది సంచిక

ముద్దులొలికే ముఖపత్రంతో, ఉల్లములు రంజింపజేసే రంగు రంగు చిత్రాలతో, పెద్దపెద్దల భావోద్దీపకమైన వ్యాసాలతో, చక్కని మెరుగుకాగితాలతో చక్కగా అలంకరించుకొని వెలువడింది

[కొంతమంది ప్రముఖ వ్యాసకర్తలు]

శ్రీయుత మామిడిపూడి వెంకటరంగయ్య
,, శతావధాని వేలూరి శివరామశాస్త్రి
,, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
,, కపిల వెంకటరావు
,, కపిల కాశీపతి
,, శ్రీపాద గోపాలకృష్ణమూర్తి
,, నోరి నరసింహశాస్త్రి
,, మారేమండ రామారావు
,, మొక్కపాటి కృష్ణమూర్తి
,, గోవిందరాజుల సుబ్బారావు
,, శ్రీనివాస శిరోమణి

వెల రెండురూపాయలు పోస్టేజి ప్రత్యేకము 8 అ

వి ఎ లు పంపబడవు

ప్రతులు మీ సమీపమునగల మా ఏజంట్లవద్ద దొరుకును లేదా, మాకు వ్రాసి తెప్పించుకొనుడు ప్రతులు పరిమితముగా వేసినాము త్వరపడి తెప్పించుట మంచిది

ఆంధ్రపత్రిక: తపాలపెట్టె నెం 212 మద్రాసు

మద్రాసు అసెంబ్లీ

దేవాలయ ప్రవేశబిల్లుకు ఆమోదం

మదరాసు, ఏప్రిల్ 2 నిన్న ఫలహారావంతరం అసెంబ్లీ సమావేశం కాగానే సభలో కోరంలేకపోయినది గంట మ్రోగించినమీదట కొందరు సభ్యులు ప్రవేశించారు ప్రధాని మధ్యాహ్న సమావేశమునకు హాజరైరి అరగంటలోపుఉండి వెళ్లిపోయిరి

శ్రీ ఎ కందస్వామిగారు తమ ప్రసంగమును సాగిస్తూ గ్రామాలలో ప్రతియేడూ హరిజనులు అక్కడి చిన్న దేవాలయాలలోని ఉత్సవాలందు పాల్గొను ఆచారం ఉన్నదనియు, అదే ప్రకారం మన పెద్ద దేవాలయాలలో సయితం హరిజనులు ప్రవేశించటానికి గల ప్రతిబంధకమును తొలగించి దేవుళ్ల దర్శనం వారికి లభ్యమయినట్లు చేయడం అవసరం దానివల్ల హరిజనుల మనోభావము నడవడి అభివృద్ధి కాగలదు ఈ విధంగా యీ శాసనం హరిజనోద్ధరణకు మిక్కిలి తోడ్పడగలదు భారతదేశము ఎన్ని దండయాత్రలకు పాలైనప్పటికీ, భారతీయులయొక్క ఆధ్యాత్మిక ప్రవృత్తి మారకుండుటకు కారణం మత విషయాలలో వారి పట్టుదలయే కారణమని మనం ధైర్యముగా చెప్పవచ్చును సామాన్యులైన జనులకు సయితం మత విషయాలలో ఆసక్తిదైవభక్తి యుండడమే మనజాతి నశించకుండా యింతవరకు ఉండటానికి కారణమైయున్నది కులీనులైన వారిలోగల దైవభక్తిని పెంపొందించి వారిని ఉద్ధరించుటకు యిట్టిశాసనం చాలా అవశ్యకం

శ్రీ ఏ సుబ్రహ్మణ్యంగారు తమిళములో మాట్లాడుతూ, దేవుని దర్శించుటకు అన్నిజాతులవారికి సమాన హక్కు కలదని జాతిమత విచక్షణలను తొలగించగల యీ ఆలయ ప్రవేశచట్టమును ప్రభుత్వంవారు అసెంబ్లీలో తెచ్చినందుకు తాను ప్రభుత్వమును అభినందిస్తున్నట్లు పలికెను

శ్రీ ఏ. కాశేశ్వరరావుగారు ఆలయ ప్రవేశం బిల్లును బలపరుస్తూ యీ విధంగా చెప్పిరి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఏప్రిలు 1 వ తేదీ చారిత్రాత్మకమైనదిగా నిలువగలదు ప్రతివాని హృదయమూ భగవంతుని ఆరాధనమందిరమే రాజారామమోహనరాయ్, వివేకానందుల బోధనవల్ల తాము ఉత్సాహాన్ని పొంది సంస్కారణల ప్రోత్సహించి బహిష్కారమునకుగూడా గురి అయినా మన్నారు మిగతా సంస్కర్త లందరికన్న ఈ మహాకార్యక్రమములో గాంధీజీ నెగ్గినాడు ఎందుకు? జాతీయతత్వమున దీని నొక అంశంగా చేశాడు గాబట్టే మానవునికీ మానవునికీ ముఖ్య అంతరం ఎందుకు? అందుకే కరాచీతీర్మానాన్లో అస్పృశ్యతా నివారణ ఒక ప్రధాన హక్కుగా ప్రకటింపబడింది రాజకీయ విప్లవాలావరణంలోనే సాంఘికవిప్లవంకూడా వస్తుందని తిలక్‌మహాశయుడు అన్నాడు హిందూదేవాలయాలను మనం తెరుస్తున్నాము దేవాలయాలలోని ద్రవ్యాలను తిరుపతిదేవాలయం ద్రవ్యంలాగ సంస్కర్తలైన అర్చకులకు శిక్షణ నిప్పించుటకు వెచ్చించవలెను

పీఠాపురం యువరాజాగారు తమ గోత్రం హరిజనునిపేరనే ఉన్నదన్నారు రాజకీయ అవసరంకొద్దీగాక తమ కుటుంబం, మనోవాక్కాయకర్మలా అస్పృశ్యతానివారణకు, నిమ్నజాత్యుద్ధరణకు కృషి చేస్తోందన్నారు లా గానీండి, లా లేకపోనీండి ఇంతకాలంగా ఇంతమందిని అణచి ఉంచితే విప్లవంరాక తప్పతుందా? ఈ ఉత్తమ దేవళాలను ఈ పతితజాతులకు తెరవడమేగాకుండా పవిత్రమైన హృదయ దేవళాలనుగూడా ఆవిష్కరించాలి, హృదయకుహరాల్లో స్థానాన్నివ్వాలనీ కోరిరి ఈ శాసనం ఆలస్యమైనా, అసలు లేని దానికన్నా మంచిదనిరి

వి ఐ మునుస్వామిపిళ్లైగారు కుర్కలూ, ఫళనులూ దేవాలయాల చెంగట పొర్లాడినామాలమాదిరుల దరిచేరనిస్వదేశంలో దక్షిణదేశ సంస్కర్తలు ఇంతమారు సంస్కారణల తెచ్చినందుకు అభినందించారు ఈ సంస్కరణాభిమానంవల్లనే ఈ నాడు తమబోటివారు దేవాలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకొనే మహాదావకాశం వచ్చిందన్నారు రాజకీయ కారణాలవల్ల దీన్ని చేస్తున్నారన్న ఆరోపణల ఖండించారు మీనాక్షి దేవాలయప్రవేశ సందర్భంలో వైద్యనాథఅయ్యరుగారి కృషిని అత్యంతమూ ప్రశంసించారు హిందువుల హృదయాలను హరిజనులకు తెరవాలన్నారు

శ్రీమతి కుట్టి అమ్మాళ్ అమ్మ అస్పృశ్యతానివారణలో ఆడవాళ్ళ బాధ్యత చాచ్చు ఉన్నదన్నారు దేవాలయ ప్రవేశంతోబాటు కులవ్యత్యాసాలు పోవాలన్నారు

ఎన్ ఎం ఆర్ సుబ్బరామన్‌గారు ఈ బిల్లును ఆదరిస్తున్నామనీ, బిల్లును ఆచరణలో మనః పూర్వకంగా అమలు చెయ్యాలనీ చెప్పిరి

బి ఎస్ మూర్తిగారు చట్టాన్ని బలపరుచుచు, మానవునికి తిండిమాత్రమే ప్రధానం కాదనియు, భక్తిముక్తిగూడా అవసరమనియు, దేవాలయాలు హిందూ ధర్మంయొక్క నిలకుణతను మంచినంతటికి నిలయములయినందున, వాటిలోనికిపోయి హరిజనులు తమహృదయంవిప్పి దైవాన్ని ప్రార్థించగోరుచుండిరనియు, ప్రార్థన, ఆధ్యాత్మిక విషయములందు హిందువులలో హరిజనులు ఎవ్వరికి వెనుదీయరనియు చెప్పిరి ఛండాలుడే హరిశ్చంద్రునికి డబ్బిచ్చి ఉద్ధరించగల్గెను ఆకాశిలోనే శంకరాచార్యులవారికి ఛండాలుడే జ్ఞానోదయం కలిగించెను వివాహాలలో ప్రతివారు దర్శించే అరుంధతి మాకులం దేననిరి

అన్వరు— డా॥ రాజనుగారు పరధ్యాన్నంగా ఆలోచిస్తున్నారా, పశ్చాత్తాప పడుచున్నారా?

డా॥ రాజను—నిద్రపోలేదు, (అనిచారబడి కూర్చొనియే చెప్పిరి)

బి ఎస్ మూర్తిగారు యింకను ప్రసంగించుచు, జాతిభేదాలు పోవాలనియు గాంధిగారు ఆదిగూడ తలపెట్టిరనియు, సమూలంగా కులాలుపోతేగాని భారతీయులకు మోక్షంలేదనియు చెప్పిరి

డి వి రామస్వామిగారు, హరిజనులను హక్కులు వీవిధంగా అమలు జరుపగలమనేదే సందేహం గాంధిగారు ఏప్రకారంగా చేస్తున్నారో ఆ ప్రకారంగా హిందువులందరు ఆచరించి హృదయపరివర్తనం కలిగి ప్రవర్తించాలనిరి తిరిగి జన్మకావాలని ప్రతివారు కోరాలి నిర్మాణ కార్యక్రమం నిజంగా అమలు జరపాలంటే హిందూ మతంలోనున్న యీరుచ్చను పోగొట్టి పవర్లులు హరిజనులవద్ద సర్టిఫికేటు పుచ్చుకోవాలనిరి

పెరియస్వామి గారు అరవంలో ప్రసంగించి చట్టాన్ని బలపరిచిరి

ఈశ్వరనుగారు, బ్రాహ్మణులు తప్పక్కినవారందరు గర్భగుడిలోనికి రాకూడదని ఆచారం గలదనియు, అందుచే దేవాలయాల విషయంలో బ్రాహ్మణేతరులందరు హరిజనులేయనియు చెప్పిరి హరిజనులు తాము తక్కువవారి మనుకోరాదనిరి

పళనిస్వామిగౌండరుగారు, వేలాయుధంగారు, మజీదుగారు చట్టాన్ని బలపరచిరి

మజీదుగారు ఇంగ్లీషులో ప్రారంభించగ ఉర్దూలో మాట్లాడమని అన్వరుగారు కోరిరి వీలులేదని, రిపోర్టరుగూడ లేదని స్పీకరన్నారు వెంటనే లీడరనాయకుడు ఇస్మేలుగారు, ఉర్దూరిపోర్టరుఎందుకు లేడు మాభాషలో మాటలాడే అవకాశం లేకుండా ఎందుర చేసేరని ప్రశ్నించిరి

స్పీకరు — సభ్యులు ఎపుడూ ఒకే భాషలో మాటలాడాలి ప్రతిసభ్యుని, ఏ భాషలో మాట్లాడుతారని నేను వ్రాసికనుక్కోగా ఎవ్వరూ ఉర్దూలోమాట్లాడుతామని చెప్పలేదు కనుక రిపోర్టరుని నియమించలేదు

డా॥ సుబ్బరాయను ఇంగ్లీషురానివారే అన్యభాషలో మాటలాడాలని ఇండియా చట్టంలోనే గలదు

ఎం బాఎనీడుగారు, స్వాతంత్ర్య యోధునిగను, హరిజనసేవకునిగాను తాను యీ చట్టం బలపరుస్తున్నాననిరి అస్పృశ్యతా దివ్వెలు మనసంఘంలో ఎన్నో ఉన్నాయి సంగి రాష్ట్రాలలోను, యితర దేశాలలోగూడ రంగుజాతు అస్పృశ్యత గలదు కాని చర్చిలలో మసీదులలో లేదు హిందూసంఘంలోనే దేవాలయాలలో రాకూడదనే ఆక్షేపణగలదు కొన్ని దేవాలయాలలో ధర్మకర్తలగ హరిజనులు సనాతనులు గూడ గలరనిరి కాకినాడ కాంగ్రెసులోనే హరిజనోద్ధరణ గూర్చి తీర్మానించబడెనని చెప్పి, కాంగ్రెసు యింతవరకు యీ విషయమున చేసినకృషి వివరించిరి 1938 లో తిరువాంకూరు దేవాలయాలలోనికి హరిజనులతో గూడ తాము పోయినపుడు, మనరాష్ట్రంలో - గూడ అట్లా చేయాలని ఉత్సాహం కలిగిందనిరి కాశీ విశ్వవిద్యాలయంలో ప్రవేశానికి ఎటువంటి చట్టం అవసరం లేకుండానే హరిజనప్రవేశానికి వీలుందనియు, అట్టి సౌకర్యం నేటికి మనకు లభించిందనియు, హరిజనులకి హక్కుచేకూరుట వారి ఆత్మగౌరవం హెచ్చుటకు తోడ్పడగలదనియు చెప్పిరి

ముస్లిముపక్ష నాయకుడు ఇస్మేలుగారు చట్టాన్ని బలపరస్తూ భగవద్గీతలో శ్లోకాలు ఉదహరించి, జాతిబహిష్కృతుడనే పదం గీతలోనే ఉందని, ఇంగ్లీషు తర్జుమానుండి చదివి వినిపించిరి వర్ణవిభేదాలున్నంతకాలం యీ అస్పృశ్యతాదోషం వంటి చిక్కులెన్నో వుంటాయి కనుక, హిందువులలో హృదయపరివర్తనం ఉండాలనిరి

• ఇస్మేలుగారు బిల్లునుగూర్చి ప్రసంగించుచు హిందూదేవాలయాల్లోనియు హరిజనులకు తెరువాలనియు కొన్నింటిని మినహాయించరాదనియు చెప్పిరి చిన్న కాజీగారు ప్రసంగించుచు కృష్ణుడు, రాముడు, నందనారు అందరు బ్రాహ్మణేతర దేవుళ్లయితే, బ్రాహ్మణులు వారికి ధర్మకర్త లెట్లయినారని ప్రశ్నించుచు హిందూమతమును విమర్శించుచుండగా, అ కాశేశ్వరరావుగారు నిరసనము చెప్పిరి స్పీకరు భాజిరుగారిని కూర్చోమనిరి

మంత్రి రాజనుగారు బదులుచెప్పుచు, ప్రతికూలపక్షంవారు ఉపయుక్తమగు విమర్శ చేయలేదని లీగు నాయకుడు భగవద్గీతను గూర్చి ఏదో అస్పష్టంగా చెప్పుట తప్ప, తర్కిన విమర్శకులందరు చట్టాన్ని బలపరచిరి

ఇస్మేలు ఉపయుక్తమయిన విమర్శ అంటే?

డాక్టరు రాజనుగారు ప్రతిమాట యొక్క అర్థం యిపుడు చెప్పను గా॥ సభ్యునకే తెలుసు

చట్టం హిందువులకు మాత్రమే సంబంధించింది కనుక హిందువులే విమర్శించిన బాగుండునని ముందే అంటిని అట్లయినచో అన్యమతస్తులు భగవద్గీతను ఉదహరించి, పెడర్థాలు చెప్పి హిందూసభ్యులకు కష్టం కలిగించే చిక్కుండేది కాదు వారి విమర్శంతా ఎగతాళిగాని, చట్టానికి సంబంధించిన సహేతుకమయిన వాదం కాదు కనుక జబాబు చెప్పవలసిన అవసరం లేదు హిందూసభ్యులందరు మనస్ఫూర్తిగా బలపరిచినందుకు సంతోషించుచున్నాను అని మంత్రిగారు తెలిపిరి

తరువాత చట్టం క్లాజువారీగా అంగీకరించబడి, సిమ్మట శాసనంగా అంగీకరించబడెను

అధ్యక్షుని జీతం

కౌన్సిలు అధ్యక్షుని జీతం స్పీకరు జీతంతో సరిగానుండునట్లు (రూ 1000) చేయు జీతాల చట్టమును డా॥ సుబ్బరాయనుగారు ప్రతిపాదించగా అంగీకరించబడెను

ఇస్మేలుగారు చట్టాన్ని బలపరుస్తూ, వెనుక యిట్టి జీతాలచట్టం ప్రకాశం మంత్రివర్గంవారు ప్రవేశపెట్టినపుడు ప్రతికూలంగానున్నా యిపుడు స్పీకరుకి కౌన్సిలు అధ్యక్షునికి ఒకే జీతం వుండాలని అంగీకరించుచు చట్టాన్ని బలపరుస్తున్నామని తెలిపిరి

తెన్నేటి విశ్వనాథంగారు, డిప్టీ ప్రెసిడెంటు, డిప్టీ స్పీకరుల జీతాలు రూ 500 వరకు పెంచుటకు వేరొకచట్టం గత మంత్రివర్గంవారు తయారుచేసియుంచిరి త్వరగ ఆదియు సభలో ప్రవేశపెట్టి వారిహోదాకు తగిన జీతాలివ్వాలని సూచించిరి చట్టం ఆమోదింపబడినాక సభ 17 వ తేదీ 11గం వరకు వాయిదా వేయబడెను

పప్పుల రేషను

చక్కెరకొల ప్రమాణం అనుసరించుట

మదరాసు ఏప్రిల్ 2 ప్రభుత్వ ప్రకటన యిట్లు గలదు

మినుగులు, కందులు వాటిపప్పులు మదరాసు నగరంలో దొరకడం కష్టంగానుండి ధరలు విపరీతంగా పెరిగినవి ఉన్నవరకు అందరికి సరిసమానంగా పంచేనిమిత్తం పప్పుల ఇంపోర్టులు రేషనింగు అమలుజరుపుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి కనగలు రేషను చేసినట్లే మినుగులు పెసలు కందులు వాటిపప్పులు రేషనుచేయుదురు ఎవరికెంత యిస్తుతో త్రింద తెలుపబడెను మొత్తం పప్పుల రేషనులో ¼ వంతు కందిపప్పు, ¼ వంతు మినప్పప్పు ఒకకుటుంబం వారు కొనవచ్చును కందులు, పెసలు, మినుగులకు వాటి పప్పులకు వ్యత్యాసం చూపబడదు కనగల వంతుకి పప్పు తీసుకుంటే రేషనులో ¾ వంతు పప్పయిస్తారు, పిండిగాని తీసుకుంటే అంతా పిండేయిస్తారు

రేషను వంతులు యిట్లుండును —

రాబడి రూ 80 లోపువారికి 1 నుండి 3 పెద్దలున్న కార్డుకి నెలకు 2 పడులు, 4 6 పెద్దలున్న కార్డుకి 3 పడులు, 6 గురు పెద్దలకు పైనున్న కార్డుకి 4 పడులు

రూ 80 జీతంపైన రూ 100 లోపు వారికి 1 3 పెద్దలకు 3 ప, 4 6 పెద్దలకు 4 ప, 6 గురు పైన 5 ప

రూ 100 పైన జీతంగలవారికి 1-3 పెద్దలకు 4 ప, 4 6 పెద్దలకు 5 ప, 6 గురు పైన 6 ప

ఇరువురు బిడ్డలు ఒక పెద్దగ లెక్కించబడుదురు

ఈ రేషనులు బహుశః ఏప్రిలు 8 నుండి అమలుజరుగును చక్కెర రేషను పాపులలో ఆకార్డులపైనే పప్పులు యివ్వబడును

కిరసను రేషను

మదరాసు, ఏప్రిల్ 1 విద్యుచ్ఛక్తి దీపాలులేని కుటుంబాలకు తిరిగి ఉత్తరవు చేసేవరకు 1 వ తేదీ నుండి 10 వరకు 11 నుండి 20 వరకు 21 నుండి మా సాంతం వరకు మూడుమారులు మూడుబుడ్లు కిరసను నూనె యివ్వబడును విద్యుచ్ఛక్తి దీపాలు కల కుటుంబాలకు నెలలో ఎపుడైనా ఒక బుడ్డి, గుడినెలు, అంగళ్లు రేషనుకార్డు గలవారికి నెలకు రెండుబుడ్లు నూనె యివ్వడమగును

అన్ని బి అండ్ సి ప్రయారిటీ వాడుక దార్లకు వారికోటాలో మూడువంతులు నూనె సప్లయి చేయడమగును

గవర్నరుగారు 4 వ తేదీన మదరాసు విడచి, 5-12 తే తిరువాంకూరులో దేవికులం కోటలోనుండి తరువాత ఉదకమండలం పోయెదరు

కర్నూలుజిల్లాలో పంటలుకెడి ఆహార ధాన్యాలకొరత త్వరలో తీవ్రమౌపం దాల్చునని, కాంగ్రెసభ్యులు ఎన్ వెంకట సుబ్బయ్య, పి రంగారెడ్డి, కోటయ్య నాయుడుగార్లు ఆహారశాఖ కార్యదర్శికి విన్నవించిరి త్వరలో ధాన్యాదులు, పంట చెరకుగూడ ఆజిల్లాకుపంపమనికోరిరి.

ఇంకో రాయలసీమ మంత్రి

మంత్రివర్గాన్ని పెంచేమాటుంటే రాయలసీమ ప్రతినిధి వేరొకరిని మంత్రిగా నియమించాలని కోరుచు ప్రధానిపట్టకు రాయలసీమ శాసనసభ్యులు 1 వ తేదీన రాయబారం పంపిరి

దేశోద్ధారక వర్ధంతి

3 వ తేదీ గురువారం మహాజనసభ హాలులో సా 6 గ దేశోద్ధారక నాగేశ్వర రాయ వర్ధంతి సభ జరగును

ఉప్పుసత్యాగ్రహ వార్షికసభ రాయపేట కాంగ్రెసు మైదానంలో జరిగినపుడు, చిన్న సమ్మెదారులలో కొందరు సభలో అల్లరిచేసి, కామరాజనాడారుగారు సమ్మె పరిష్కారానికి తోడ్పడాలని కోరిరి నాడారుగారు అట్లేచేయుదునని చెప్పి అంతోని పిళ్లైగారి విడుదలకై పట్టుదలగ నుండరాదని కార్మికులకు సలహా చేసిరి

ప్రకాశం పంతులుగారి ఖాదీ స్కీము

ప్రజాభిప్రాయం తెలిసికొనే ప్రయత్నం

బెజవాడ, మార్చి 31 స్థానిక గాంధి నగర విజయ కాంగ్రెసుకమిటీవారు శ్రీ బసవరాజు రంగశాయిగారి అధ్యక్షతక్రింద సమావేశమై ప్రకాశంపంతులుగారి ఖాదీ ప్రణాళికపైన ప్రజాభిప్రాయమును కనుగొనుటకు వచ్చే జాతీయవారములో, 'గాలప్‌పోలు తీసికొనుటకు, ప్రకాశంగారి జాతీయపథకములన ప్రచారము చేయుటకు తీర్మానించారు తీర్మానము పూర్తిపాఠము

"ప్రకాశంపంతులుగారు ప్రధానామాత్యులుగా ఉండగా మద్రాసు ప్రభుత్వము అమలు జరిపిన ఖాదీప్రణాళిక, బట్టలవిధానములకు ప్రస్తుత మంత్రివర్గము, పెట్టుబడిదారుల పలుకుబడికి లోబడి, మార్పు చేయుసూచనలు పత్రికలలో ప్రచురితమగుచున్నవి కేంద్రప్రభుత్వము,మద్రాస్ రాష్ట్రమునకు కేటాయించిన మరకదుర్భరను ప్రకాశంపంతులుగారి విధానమునకు భిన్నముగా స్వీకరించేందుకు హడావుడేర్పాటులు చేయుచున్నట్లు తెలియుచున్నది

ప్రజామోదము పొందిన ప్రకాశంగారి ఖాదీ ప్రణాళికను అమలుజరిపించు బాధ్యత కాంగ్రెసు సంఘములపైన పడింది గాన బెజవాడ గాంధినగరం కాంగ్రెసు సంఘమువారు జాతీయవారారంభమునుండి (6-4 47 నుండి 6-5-47) 18 సంవత్సరములు దాటిన ప్రతి వ్యక్తియొక్క అభిప్రాయము ప్రకాశంగారి ఖాదీ విధానమునకు అనుకూలమో ప్రతికూలమో తెలిసికొనుటకు "గాలప్‌పోలు" తీసికొనుటకు నిశ్చయించడమైనది

జాతీయవారమును, ఈ సన్నాహమును ప్రారంభించుటకు శ్రీ ప్రకాశం పంతులుగారిని ఆహ్వానించుటకు కూడా తీర్మానించారు

ఆచార్య కృపలానీ, మహాత్మాగాంధి, కుమారప్పగారల ఆశీస్సుల నాశించుచూ జాబులువ్రాశారు ప్రకాశం పంతులుగారి ప్రణాళికలనువిజయవంతముగానొనర్చుటకు బెజవాడ డివిజనలు కాంగ్రెసు సంఘము ప్రచారము చేయుటకు కూడా తీర్మానించారు (స్వ వి)

మురుగుకాల్వల మరమ్మతు ఆవశ్యకత

భీమవరం తాలూకా డెల్టా రైతుసభ తీర్మానాలు.

భీమవరం, మార్చి 31 ఈ తాలూకా డెల్టా రైతుల మహాసభ గత శుక్రవారం నాడు ఇక్కడ శ్రీ కొట్టుముక్కల రామచంద్రరాజుగారి అధ్యక్షతను జరిగింది గొకరాజు శ్రీరామరాజు, సాగి నారాయణరాజు, గనిశెట్టి రామమూర్తి, వడ్డమూడి రామమూర్తిశాస్త్రి, కొండేపూడి నాగభూషణం, రామాయనపు రంగనాయకులు, బంబెల ప్రకాశం, రోసా విష్ణునారాయణమూర్తిగార్లు డెల్టా రైతు ఇబ్బందులను గురించి, మురుగుకాల్వల మరమ్మతుఆవశ్యకతనుగురించి ఉపన్యసించారు

భూకామందులు, సాగుచేసే రైతుల దగ్గర మక్తాలు ఎక్కువ తీసుకొంటున్నారనీ వెరిసగంపాటు మక్తా ఇచ్చుటకూ వున్న రైతులు అట్లాగే ఉండుటకూ వీలుగా ప్రభుత్వం చట్టంచేయాలనీ, రైతులకు నిత్యజీవితంలోనూ, వ్యవసాయానికి అవసరమయిన వస్తువులను సరిగా దొరకునట్లు ప్రభుత్వం సరియైన ఏర్పాటు చేయాలనీ ఇప్పుడున్న పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ పరీక్షలు ఎత్తివేసి పాలిస్థానీ ప్రాక్టికల్ ఎగ్రికల్చరల్ విద్య ప్రతి ఉద్యోగికీ నేర్పు ఏర్పాటు చేయాలనీ తీర్మానాలు చేశారు

నూతన ఫ్రెంచి రాయబారి ఆగమనము

ఫ్రాన్సు ఇండియా సఖ్యత పెంపొందించు ఆశయము

కరాచీ, మార్చి 31 నూతన ఫ్రెంచి రాయబారి హెచ్రీరోగారు ఈ మీదుగా కలకత్తా జెళ్ళిరి ఆయన 'ఎయిర్ ఫ్రాంసు' అను ఫ్రెంచి విమానములో వచ్చెను భారతదేశమునకు ఫ్రాంసుకు మిత్రత్వ మేర్పరుచుటకు తాను కృషిచేయునని ఆయన పత్రికా ప్రతినిధులతో ముచ్చటించుచు చెప్పెను భారతదేశ ప్రాచీన నాగరికతనుగూర్చియు, ప్రస్తుత ప్రభుత్వ కృషినిగూర్చియు, దేశభవిష్యత్తును గూర్చియు, ఫ్రాన్సు ఇండియా సంబంధములను గూర్చియు తెలిసికొను యిచ్ఛతనకు మేందుగా కలదని ఆయన చెప్పెను

ఫ్రాంసు భారతదేశములమధ్య సివిల్ వైమానిక ఒడంబడికకై త్వరలో ఆయన రాయబారములు ప్రారంభింపవచ్చును

శ్రీరామనవమి ఉత్సవాలు

బొంబాయి, మార్చి 31 కల్యాణ్ ఆంధ్రజన సంఘము, గ్రంథాలయము తరపున శ్రీరామనవమి మహోత్సవములు సంవత్సరాదినుండి నవమివరకు జరిగినవి ఆంధ్రదేశమునుండి శ్రీ వేదనభట్ల వెంకటరమణయ్య భాగవతులుగారు వచ్చి సీతాకల్యాణము, శ్రీకృష్ణరాయబారము హరికథలు చెప్పారు శ్రీదేవరకొండ సుబ్బరాయుడుగారి పుత్రికలు చి॥ సౌ॥ మీన, ఇందిర, సుశీల కర్నాటకసంగీతము పాడారు నారాయణరావు, లలితా వెంకట్రావు, పి రామారావు, కె మీనాక్షిసుందరమ్ మొదలగువారు కూడా పాటకచేరీలు చేశారు స్థానిక మహారాష్ట్ర సంఘమువారు 1942 అను నొక విప్లవనాటికను ప్రదర్శించారు

కార్యక్రమానంతరం పైసంఘం కార్యదర్శి వి ఎం క్రిష్ణ మాట్లాడుతూ కార్యక్రమమును విజయవంతముగా నడుపుటకు తోడ్పడిన ఆంధ్రాభిమానులకును, ముఖ్యముగా బొంబాయి ఆంధ్ర యువజన సంఘపు గౌరవ కార్యదర్శి మాదిరెడ్డి ఉమాపతిరావుగారికీ, బొంబాయి ఆంధ్ర మహాసభవారికీ అభినందనములు తెలిపారు

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 2

వేరుసెనగ (531 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెషిన్ (సేల్స్‌టాక్సుతో సహా) పప్పు 135-0-0 140-0 0

వేరుసెనగనూనె ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది) 1-కి చెక్కురకం

ఎక్సుసెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా)మదరాసు, కల 300-0-0

టెంకాయనూనె 88 పౌ నుగలడబ్బా ఆమదం మిల్‌డిలెవరి ఎక్సుసెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులగలది రు 325-0-0, చక్కెర "ఉయ్యాలగు" 9 మణుగులు 64-14-9 "సగాలి" 9 మణుగులు 65-0-6

బంగారు - వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డ్ బొమ్మ కల 69 4-0 పెట్లాబంగారు తులం 103 12-0 మూసబంగారు 102 8-0 నీమ వెండి తులం 100 కి (రెడి) 165 కి 0 తులం వెండి 1-కి 1-11-0

నూలుధరలు

మధురమిల్సు —20 నెం బూడిద రంగు (10 పౌ) రూ 12-1-0 40 నెం బూడిదరంగు (10 పౌ) 17-14-0, 60 నెం బూడిదరంగు (5పౌ) 18-4-0 80 నెం బూడిదరంగు (5 పౌ) 24-4-0

కోయంబుత్తూరుమిల్సు — 40 నెం కోమధేను (10 పౌ) 17-4-0 40 నెం ఇతర రకాలు (10 పౌ) 17-14-0 60 నెం కోశారి (5 పౌ) 18-4-0 60 నెం అక్వీ కొచ్చిన్ (5 పౌ) 18-4-0 80 నెం ఇతరరకాలు (5 పౌ) 24-4-0 (పాలికట్టు) 60 నెం పయోనీరు 18-4-0

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 1

మే 35 95/35 95 జూలై 34 10/34 11 అక్టోబరు 30 90/30 99 డిసెంబరు 29 98/30 01 జనవరి 29 69/29 69 మార్చి 29 62/29 62 మే 29 12/29 12 జూలై 28 50/28 50

	మిడ్లింగ్ హోజరు	36 52
మే	(నరిమ్మధర)	35 97
	(కనిష్టధర)	35 52

మే వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	35 65
నిన్న	35 87
ముగింపు వెల	35 95
నిన్న	35 79

బెజవాడ (బ్రాంచి)
మునిసిపల్ హైస్కూలుకు తిత్తరము
టౌన్ పోలీసు స్టేషనుకు పశ్చిమవీధిలో
చరకాశ్రమం
ఆయుర్వేదఫార్మసీ గుంటూరువారి
బ్రాంచి ఏర్పాటు చేయబడినది
మా కంపెనీ అసలు దరలకే
సమస్త ఆయుర్వేద ఔషధములు దొరకును
వైద్యులకు వర్తకులకు
ప్రత్యేక కమీషను వర్తించును

ప్రకటన
హజరత్ సయ్యద్ మహమూద్ షాహాదరీ వలీగారి ఉరుసు
ధర్మవరము (M S M)
పై మహనీయునిపేర 1947 ఏప్రిల్ 8-వ తేదీనుండి 11-వ తేదివఱకు జరుగును భక్తులందఱు రావలెనని ప్రార్థన
కొత్వాలుగారి రోషన్‌సాహెబ్,
దర్గా ప్రెసిడెంటు, ధర్మవరము

కురుపు బాధతో పోక్కిన పాదాలు
శీఘ్రంగా నయమై తేలికయిచ్చినవి

జాంబక్ అయింటుమెంటు వేసుకు వేలుమందికి పాదాలబాధ పోగొట్టింది దీనిలోని పుష్టిచేసిన మూలికల తైలములు బాధను పోగొట్టి, వాపును తగ్గించును పగుళ్లు పొక్కులు, కురుపుల మీద జాంబక్ రాస్తే అది వాటిని చీము పట్టకుండ నివారించి శీఘ్రంగా మాన్పును
చర్మసంబంధమైన గాయములకు, వ్యాధులకు పుటీమలు, దద్దుర్లు, యెగ్జిమా, కాళ్ళు, పాదాల కురుపులు మొదలైనవాటికి జాంబక్ అమోఘమైన చికిత్స
జాంబక్ వాడండి

Zam-Buk
ప్రపంచఖ్యాతిగాంచిన మూలికలతైలము
ఇందులో జంతువులక్రొవ్వు లేదని గ్యారంటీయివ్వబడును

రాబోవు మార్పు
కర్దార్ మహోజ్వల చిత్రము
జీవన్ (హిందీ)
మెహతాబ్ వస్తి
మద్రాసు వెల్లింగ్టన్

మీ జేబులో రాకెట్ కలంవున్నదా?
లేకపోతే, దానికోసం ప్రయత్నించండి వ్రాసి చూడండి మీ రప్పుడు కొంటారు
రాకెట్ అద్భుతమైనది! నీరాబాధ లేదు!
కాగితంమీద, బట్టమీద, కొయ్యమీద, ఎక్కడబట్టితే అక్కడ నీటిలో నైనా సరే వ్రాస్తుంది
ఇంతవరకు కనిపెట్టిన స్కూలు కలం లన్నిటిలోకి మిక్కిలి గొప్పది "క్లిక్" చేసి వ్రాయండి మళ్లీ "క్లిక్" చేసి జేబులో పెట్టుకోండి
కలంవల్ల, పెనోలవల్ల కలిగే ప్రయోజనమంతా వుంటుంది
వాటికంటె బాగా పనిచేస్తుంది
మళ్లీ సిరాతో నింప నక్కరలేకుండా 15 సంవత్సరాలు ఉపయోగపడుతుంది
సోలే యింపోర్టర్లు విడిగా ఒక్కొక్కటి రు 12-8-0
ర్యాలీ బ్రదర్సు లిమిటెడ్ "చెక్ హౌస్" మద్రాసు

బెంగుళూరుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు —: కె వేల్ అండ్ కో, మద్రాసులో—మెసర్సు బెంగుళూరు ఫోటో స్టోర్స్ జనాల్ & సన్స్, గనీ అండ్ సన్స్, ఏలెన్ అండ్ కో వారివద్దకూడ దొరకగలదు

రూ. 5000 - బహుమతి
"ఆటోజెన్" (విటమిన్ టానిక్కు) 24 గంటలలో జీవశక్తినీ, ఆలాన్నీ అద్భుతంగా పెంపొందించును దీన్ని సేవించిన స్త్రీపురుషులు 15, 20 సంవత్సరములు తేలికగా కన్పించుదురు శక్తిహీనత, అల్పజ్ఞాపకశక్తి, శారీరక దౌర్బల్యము, అవరిశుద్ధ రక్తము, చర్మవ్యాధి, నిరుత్సాహము, నిద్రాహీనత—వీటిలో నేనిరల్లా బాధపడుచున్నను ఇంగ్లండులో డాక్టర్ లేబరటరీ విభాగపు వారిచే పరీక్షింపబడి, ప్రొఫెసర్ పి సి పార్కర్‌గారి స్వంత అజమాయిషీక్రింద తయారుచేయబడిన ఆటోజెన్ (టానిక్కు)మాకు క్రొత్త ఆశను కలిగించును మంచి మనుషులు,మాంసపుష్టి, రక్తసమృద్ధి, ఎముకపుష్టిలేని లక్షలకొలది పాతభాగ్యులకు, యిది దైవదత్తమైన మహౌషధముగా పనిచేసినది ఆటోజెన్ వుపయోగించడంవల్ల నీస్వరూపంలో ఆశ్చర్యకరమైన మార్పును మీరు గమనిస్తారు ఇది బలహీనతను పెంచి, తేజస్సును పెంపొందించి, నీక్రమములలో క్రొత్త కాంతిని నెలకొల్పి, చెక్కిళ్లలోనూ, పెదవులలోనూ నులాబిరంగును చేకూర్చును అది ఉర్వలుడుకూడా ఆనందిస్తూ 1 పౌను దిన్నను తిని ఆరోగ్యంకొరకు తగినంత ఆకలిని పెంపొందించును కొబ్బరాస్త్రశక్తులు అనుభవజ్ఞులైన వైద్యులు, యీ కొత్తప్రక్రియకు తమ్ముదెలిపారు దీన్ని పుచ్చుకొన్న

వ్యాపారలాభాదాయ పన్ను చట్టము

ఢిల్లీ అసెంబ్లీలో ఆమోదింపబడెను

ఢిల్లీ, ఏప్రిల్ వ్యాపార లాభాదాయపన్ను చట్టము నేడు ఢిల్లీ అసెంబ్లీలో స్థానాలు లెక్కింపబడ్డ తరువాత ఆమోదింపబడెను

ఖలీఫా శాఖాసభ్యుడైన లియాకతాలీ ఖానుగారు యీ చట్టమునకు ప్రతిపాదింపబడిన రెండు ముఖ్య సవరణలను ఆమోదించిరి

మొదటి సవరణ మనుసుబేదారుగారిచే ప్రతిపాదింపబడెను. వ్యాపారాభివృద్ధికై లాభాదాయములలో నుండి కొత్త పెట్టుబడుల్లో ఏవైన పెట్టబడినయెడల అట్టి పెట్టుబడుల్లో నూటికి 6 వంతు పన్ను విధింపులోనుంచి తగ్గింపబడవలెను

రెండవసవరణ యీ క్రింది రీతిగా పన్నుది వ్యాపార లాభాదాయముల మీద నూటికి రూ 25 వంతునగాక నూటికి రూ 16-10-8 వంతున మాత్రమే పన్ను విధించవలెను ఈ రెండు సవరణలను ఆమోదించుటకు తనకు ఆక్షేపణలేదని గతవారమే అసెంబ్లీసభలో లియాకతాలీ ఖానుగారు తెలియజేసి యుండిరి

కాని అటుపిమ్మట ఈ సవరణల విషయమై ప్రభుత్వవర్గ సభ్యులు సమాలోచనలు చేసి దీర్ఘంగా చర్చించిరి సెలెక్టు కమిటీ నివేదిక సమర్పింపబడిన అనంతరము యీ పార్టీ నాయకుల చర్చలను ప్రభుత్వ వర్గ చర్చలును జరిగెను

పర్ కాన్జీ జవాంగీరుగారు ప్రతిపాదించిన ఒక చిన్న సవరణకు కూడా ఖానాబాహదూరు అంగీకరించెను

బిల్లులోని రెండవ షెడ్యూలులో కొన్ని అంశములు సందేహాస్పదములుగా నున్నవి కంపెనీ జారీచేసిన వాటాలు మూలధనంగా కంపెనీకి లభించెడి ప్రీమియములు విషయములో చట్టముయొక్క ఉద్దేశము స్పష్టముగా బోధపడుటలేదు అట్టి ప్రీమియము మొత్తములను కంపెనీయొక్క మూలధనముగానే పరిగణించవలెన స్పష్టీకరించుటకు గాను కవాన్జీ జవాంగీరుగారు సవరణ కొకటి ప్రతిపాదించిరి

డాక్టర్ జియా ఉద్దీనుగారు యీ చట్టమును బరపరచుచు యిలా అన్నారు ఆదాయపుపన్ను చెల్లించెడివారిలో చాలా మంది సర్కారుకు చెల్లించవలసినంత ఆదాయపు పన్నును చెల్లించడంలేదు సర్కారుకు వసూలు రావలసిన ఆదాయపు పన్నులో మూడోవంతు వసూలుకాకుండా పోవుచున్నది

ఖలీఫా సభ్యుడు లియాకతాలీఖానుగారు ప్రత్యుత్తర మొసంగుచు యిలా ఉపన్యసించారు

1946 47 సంవత్సరములో గడింపబడిన లాభాలకు మాత్రమే యీ చట్టములోని ఆదాయపు పన్నుపట్లు వర్తించును అధిక లాభాదాయముల పన్నులు వసూలు చేయబడి అందులో కొంత మొత్తము డిపాజిట్లుగా ఆయా వ్యాపారస్థుల పేరిట ఉంచబడెను ఈ డిపాజిట్లకు తిరిగి యివ్వడము ఆదాయపు పన్నులు లెక్కకట్టబడవు ఆ డిపాజిట్టు మొత్తములను రిజర్వు మొత్తముగా భావించడ మనును పన్ను విధింపదగిన రిజర్వు మొత్తమేదో పన్ను విధింపని రిజర్వు మొత్తమేదో ఇంకంటాక్సు ఆఫీసర్లు నిర్ణయించగలరు

అధిక లాభాలపన్ను విధానముకంటె వ్యాపారలాభాల పన్ను విధానమే మంచిది యుద్ధానికి పూర్వము యెంత లాభాదాయము వచ్చుచుండెనో దానిని ప్రమాణంగా స్వీకరించి అంతకంటే అధికంగా వచ్చిన ఆదాయమునే అధికాదాయముగా లెక్కించి అధికాదాయపు పన్ను విధింపబడెను కాని, ప్రస్తుత వ్యాపారలాభాలకున్ను యుద్ధపూర్వ వ్యాపారలాభాలకున్ను ఏ విధమైన సామ్యమూ లేదు అంతేగాక ఇప్పుడు అనుసరింపబడే వ్యాపారలాభాల పన్ను విధానమును అమలు పరచుట సులభము

లియాకతాలీఖానుగారు ఉపన్యసించిన సమ్మట యీ చిన్న చట్టములోని నిబంధనలు వరుసగా చర్చింపబడెను

అవిభక్త హిందూ కుటుంబములకు చెందిన వ్యాపార లాభాదాయములకు పన్ను వేకుండా మినహాయింపు చేయవలెనని పండిట్ ఠాకూర్దాసుగారు ప్రతిపాదించిన సవరణ నిరాకరింపబడెను

ప్రభుత్వమువారు అంగీకరించిన ధర్మకార్యములకు ఏ ఆసామియైనను తన వ్యాపారలాభాలను వినియోగించే యెడల అతని వ్యాపార లాభాలలో నూటికి 10 వంతువరకు ఆదాయపుపన్ను విధింపుకుండా ధర్మకార్య నిధియోగాల క్రింద మినహాయింపబడవచ్చును అని దేశబంధు సుప్తగారొక సవరణ ప్రతిపాదించిరి కాని యీ సవరణకూడా నిరాకరింపబడెను

ఈబిల్లు చివరలో యస్ బి రంగ, అనంతశయనం అయ్యంగార్లు పాల్గొనిరి

మూలధన లాభాల పన్నుచట్టం

అనంతరము సెలెక్టు కమిటీచే నివేదింపబడిన ప్రకారముగా మూలధన లాభవృద్ధి పన్నుచట్టమును ప్రతిపాదిస్తూ లియాకతాలీ ఖానుగారు యిలా ఉపన్యసించారు

ఈపన్ను చాలా అల్పమైనదే పెట్టుబడిపెట్టి కిమ్మతు 10 లక్షలకు పైగా ఉన్నప్పుడు రూపాయికి 0-5-6 లు మాత్రమే పన్ను చెల్లించవలసి యుండును ప్రస్తుత దేశకాలపరిస్థితులలో అనేక ఆస్తి కిమ్మతులు హెచ్చినవి దేశంలోని ప్రజలందరు ఇందుకు సాధనభూతులైనారు కాని, యీకిమ్మతు హెచ్చింపు లాభమును కొందరు మాత్రమే పొందుచున్నారు ఈవిధమైన లాభాలన్నీ కష్టపడకుండా ఆయాచితంగా వచ్చినవి ఈ హెచ్చుకిమ్మతులాభాలలో కొంతభాగంపన్నురూపంగా సర్కారుకు చెందవలెను ఆ ద్రవ్యము సర్కారుద్వారా ప్రజలకు వినియోగం కావాలి వ్యాపారసంబంధమైన ఆస్తి కిమ్మతుల హెచ్చింపులకే యీ పన్ను వర్తించగలదు సొంతకుటుంబానుభవము కొరకైన ఆస్తులకిమ్మతు హెచ్చింపుకు యిది వర్తించదు ఇట్టి సవరణను యీ చట్టములో చేయుటకు నేను సమ్మతించెదను మోహనలాలు సక్సేనాగారు ఉపన్యసించుచుండగా నేటికి అసెంబ్లీ సమావేశం ముగిసెను తిరిగి రేపు సమావేశమగును

రిజర్వుబ్యాంకు సవరణ చట్టం

నేడు లియాకతాలీఖానుగారు రిజర్వు బ్యాంకు చట్టమున కొక సవరణచట్టమును అసెంబ్లీ సభలో ప్రతిపాదించిరి

కేంద్ర ప్రభుత్వమువారు అప్పటప్పటికి నిర్ణయించెడి మారకపుటెట్ల ప్రకారమున్ను నిర్ణయించెడి మరతుల ప్రకారమున్ను విదేశ ద్రవ్య పత్రములను కొనుచు అమ్ముచు ఉండవలెను అనే నిబంధన రిజర్వుబ్యాంకు చట్టములో చేర్చుటకు యీసవరణ ఉద్దేశింపబడినది బ్రిటిషు పౌనుద్రవ్యమూలంగా రూపాయకునల విదేశమారకం విలువ నిర్ధారణ చేయబడుట యీ సవరణచట్టము యొక్క సంకల్పము

చక్కెర పరిశ్రమ రక్షణచట్టము

1932 సం॥లో భారతదేశ చక్కెర పరిశ్రమను (విదేశ దిగుమతుల పోటీనుండి) రక్షించుటకై సుంకరక్షణ చట్టమొకటి శాసింపబడెను దానిని సవరిస్తూ ఒకసవరణ చట్టమును నేడు ఇండియా ప్రభుత్వ వ్యాపారశాఖాసభ్యులకు చంద్రిగరుగారు కేంద్ర అసెంబ్లీ సభలో ప్రతిపాదించిరి

1934 సం॥ భారతదేశ సుంక నిర్ణయ చట్టమును కూడా సవరించుచు మరొక సవరణచట్టమును ప్రతిపాదించిరి సోడియం సల్ఫేటు మొదలగు కొన్ని రసాయన ద్రవ్యములకును కోకో, చాకొలెట్లు, బైసికిళ్లు మొదలగు వస్తువుల కన్నింటికి సుంకరక్షణ ఉండవలెనని నిర్ణయింపబడెను ఇంకా మరికొన్ని వస్తువులకు 1-4-47 నుంచి ఒక సంవత్సరం వరకు సుంకరక్షణ కావలెనని యీసవరణ చట్టములో నిర్ణయింపబడెను

మదరాసు రేడియో

ఏప్రిలు 4 తేదీ శుక్రవారము

(ని యు యం 211 మీ) ఉ॥7-30 యస్, రామమూర్తి 8-0 ఆంగ్లమున వార్తలు 8-30 యం యస్ జగన్నాథ పిళ్ళ మ॥ 12-30 వి యం కృష్ణమూర్తి 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 రికార్డులు 2-15 వి యస్ కోకిలం 2-45 రికార్డులు సా॥ 4-30 ఎలిమెంటరీ స్కూళ్లకై తెలుగులో ప్రసారం 5-30 ఏ యస్ వెంగల్వరాయన్ 6-0 ఆంగ్లమున వార్తలు 6-20 ఆర్ కణ్ణన్ 7-15 రికార్డులు 7-45 మహామాయ రికార్డులు 8-0, నుండి 9-0 వరకు తిరుచినాపల్లి లో వలేటి యస్ రాజరత్నంపిళ్ళ (నాగస్వరం) 9 0 ఆంగ్లమున వార్తలు 9-15 జంత్రసమ్మేళనం 9 40 రికార్డులు

మదరాసు 2 ఉ॥ 7-10 మ॥ 2-5 సా॥ 7-15 తెలుగులోవార్తలు సా॥ 6-30 గ్రామీణులకై తెలుగులో ప్రసారం 7-30 ప్రపంచ సమీక్ష (శ్రీ చల్లా జగన్నాథం) రా॥ 9-30 రికార్డులు

* * *

తిరుచినాపల్లి

సా॥ 5-30 ఆర్ యస్ తంబ (వీణ) రికార్డులు 7-0 కోచుమణి రా॥ 8-0 టి యస్ రాజరత్నంపిళ్ళ (నాగస్వరం) 9-15 రికార్డులు 10-0 రికార్డులు.



అఖిల ఆసియా మహాసభకు అరుదెంచిన మలయా ప్రతినిధి వర్గం

ధాన్యసేకరణ గ్రామ సంఘాల బాధ్యత

అనంతపూరు జిల్లాకలెక్టరు హెచ్చరిక

అనంతపురం, మార్చి 31 జిల్లా ఆహార సంఘము జిల్లాకలెక్టరధ్యక్షతనుతమధ్యక్షతనలో జరిగినది ధాన్యసేకరణ చాలా అసంతృప్తికరముగ నున్నదనీ, ఇదివరకు సేకరించినది నిర్ణీతమొత్తములో పదవభాగముకూడ లేదనీ కలెక్టరుగారు రన్నారు గ్రామ, తాలూకా జిల్లా సంఘసభ్యులు సేకరణలో అధికారులకు సంపూర్ణ సహకార మొనర్చకున్నచో ఆహారధాన్యము చాల కొరవ యేర్పడుతుందనీ, ధాన్యము నిలువచేసినవారిపై తీవ్రచర్యలకు గడంగవలసివచ్చునని హెచ్చరించారు ఇదివరకు సేకరించిన బియ్యము 1 సెలకు మాత్రము సరిపోవునదీ ఇతరధాన్యము 1½ సెలకు సరిపోవునదీ ఇతర జిల్లాలనుండి ధాన్యము వచ్చు అవకాశము లేనందున ధాన్య సేకరణ ఇంతటి మందగతిలో జరిగితే జిల్లాలో ఆహార పరిస్థితి విషమించ గలదనీ అన్నారు గ్రామ సంఘములు సహకరించుటకు బదులుగా కొన్ని చోట్ల కరణములు చూపిన అదనపు ధాన్యమును కూడ తగ్గించు చుండుట విచిత్రముగ నున్నదన్నారు సరియైన లెక్క తెలుపకున్న అట్టి సంఘములు ఉండుట కంటే తీసివేయుటే మంచిదని ప్రభుత్వమునకు సిఫార్సు చేయవలసి వచ్చునన్నారు

గ్రామ సంఘములపై ఆరోపణలను విచారించుటకు సబ్‌కమిటీ నియమింపతీర్మానించారు

గుడ్డు పంపకము విషయమును చర్చించుచు ఈ జిల్లాకు అమాటు చేయబడిన 288 బెళ్లలో జనసంఖ్యనుబట్టి ఆయా తాలూకాలకు పంచిపెట్టుటకు అంగీకరింపబడెను గ్రామములకు పట్టణములకు వాడుకనుబట్టి రకములు పంచుటలో విచక్షణ చూపవలెనని సభ్యులు సూచించారు

జిల్లాలో ప్రకృతము అనుసరించుచున్న క్లాపు రిజిస్టరు పద్ధతి మోసములకవకాశమిచ్చును గనుక జిల్లా అంతటా రేషన్‌కార్డు పద్ధతి అవలంబించుటకు బోర్డు వారి అనుమతి కోరుటకు తీర్మానింపబడెను (స్వ వి)

ఆసియామహాసభకువచ్చిన ఇండోనీషియా, టర్కీ, మలయా ప్రతినిధులు, మంగోలియా, ఇరాన్, టర్కీమినిస్టాన్ ప్రతినిధులు

కలకత్తా సంక్షోభములో మార్పురాలేదు

వివిధ పక్షాలవారి సలహా సంఘము

కలకత్తా ఏప్రిల్ 1 కలకత్తా సంక్షోభాన్ని మార్చ ఏమన్నీ రాలేగ ఈ రాత్రి అర్డినెన్సుకి 43 కొట్లాటలు జరిగినవి 15 చోట్ల నిప్పుపెట్టడమున్ను జరిగింది 229 మందిని అరెస్టుచేసినారు 53 పర్యాయములు తుపాకులు పేల్చినారు ముగ్గురు చనిపోయినారు 26 మంది గాయపడ్డారు ఈ రోజు రాత్రిఘంటీ చిత్పూరు పోలీసు శాలా ఇలాకా ప్రదేశాలలో మిలటరి వారిని నియమించినారు

హావురాలో కొంచెము మార్పువచ్చింది మధ్యాహ్నము అయిన తరువాత ఏడుచోట్ల నిప్పుపెట్టినారు కొన్నిచోట్ల దోపిడులు కొట్లాటలు జరిగినవి పోలీసువారు 6 పర్యాయములు తుపాకులు పేల్చినారు ఒకరికి గాయాలు అయినవి ఒకరు చనిపోయినారు మొత్తము 90 మందిని అరెస్టు చేసినారు

ఈ రోజున కొద్దిగా బస్సులు బయలుదేరినవి సివిల్ సప్లయిస్ వారి ఆహారపదార్థాలు తీసుకొనిపోయే లారీలు సాయుధ పోలీసుల సహాయముతో సాగుతూ ఉన్నవి కలకత్తా స్టాక్‌ఎక్స్ఛేంజి ఏప్రిల్ 8 వ తేదీ వరకున్ను సంక్షోభమువల్ల కట్టివేసినారు

సంక్షోభము అయిన ప్రాంతాలలో రేషన్ యిచ్చేటందుకు రేషన్‌శాఖవారు కార్లలోవచ్చి రేషన్లు యిచ్చే ఏర్పాటు చేసినారు హావురాలో పోలీసులు వివిధ ప్రదేశాలలో సోదాలు చూసేటందుకు ప్రభుత్వమువారు ఉత్తరువులు ఇచ్చినారు

కలకత్తా ఉత్తరభాగాన ఉన్న శివారు గ్రామాలలో విశేషముగా ఇండ్లు తగలబెట్టడము జరిగింది ఈ రోజు ఉదయమున్ను మంటలు దూరప్రదేశాలకు కూడా కనబడుతూఉన్నవి ఈ రోజుకే మిలటరి వారు టాంకులతో సహా ఆ ప్రాంతాలకు పోయినారు సంక్షోభాన్ని ఆపివేయడానికి హిందూ ముస్లిము విద్యార్థులు జాయంటుగా శ్రద్ధతో పనిచేస్తున్నారు ఈ సంక్షోభమునుంచి శివారు గ్రామాల నుంచివచ్చే రైలుబండ్ల రాకపోకలు ఆగిపోయినవి రాత్రిపూట ఒక్క రైలుబండి అయినా సియాల్దా స్టేషన్‌కు రావడము కానీ పోవడముకానీ చేయడము లేదు బెంగాలు నాగపూరు రైల్వే బండ్లున్ను ఈస్టుఇండియన్ రైలుబండ్లున్ను వస్తూ పోతూ ఉన్నవి

సంక్షోభ నివారణ సలహా సంఘము వారు యీ రోజున సమావేశము అయినారు సమావేశానికి అన్ని పక్షాలవారున్ను డాక్టరు శ్యాంప్రసాద్ ముఖర్జి కిరణ శంకరరాయ్‌యున్ను హాజరు అయినారు సంక్షోభాన్ని సామరస్యముకూడా చేయడానికి మార్గాంతరాలను అందరూ ధారాళముగా చర్చించినారు

ఈ సంక్షోభ పరిస్థితులనుంచి ఏప్రిల్ 21 వ తేదీ వరకున్ను బెంగాలు శాసన సభను వాయిదా వేసినారు

కాశ్మీరు అదుపు ఆజ్ఞలలో ఉంది

శ్రీనగరు, ఏప్రిల్ 1 ముప్పయి గంటలసేపు శ్రీనగరు నగరము ప్రశాంతముగా ఉండి కిందటి రాత్రి పదిగంటలప్పుడు తిరిగి అల్లరులు చెలరేగినవి పోలీసువారు అనేకచోట్ల తుపాకులు కాల్చి అల్లరి మూకలను చెదరగొట్టినారు కిల్లి

పురాణ్ ఖిల్లాలో మహాసభ జరుగుతూండగా ఆయా దేశాల ప్రతినిధులు కూర్చున్న దృశ్యం

వారేసరికి పట్టణము అంతా అదుపు ఆజ్ఞలలోకి వచ్చింది

పంజాబ్‌రాష్ట్ర పరిస్థితి

లాహోర్, ఏప్రిల్ 1 రావల్పిండి, ముల్తాన్ డివిజన్లలో మామూలు పరిస్థితులు ఏర్పడేటంతవరకున్ను మిలటరీని తీసివేయ తలచుకోలేదని పంజాబు గవర్నర్ యీరోజున ఆయా ప్రాంతాలనుంచి రాయబారమువచ్చిన లాలా భీమసేన్‌సచార్ సర్దార్ స్వరణసింగ్, డా॥ గోపీచంద్ భార్గవాలకు వాగ్దానముచేసినాడు ఈ రాయబారులు గవర్నరుకు రాష్ట్రములో సంక్షోభము అయిన ప్రదేశాలలో స్థితిగతులను గురించి తెలియచెప్పినారు మిలటరివారున్ను పోలీసువారున్ను ఉన్నప్పటికి స్థితిగతులు చక్కపడలేదనిన్నీ యింకా గట్టికట్టడి జరగవలెననీ మామూలు పరిస్థితులు యేర్పడేటంతవరకున్ను మిలటరీని ప్రభుత్వమువారు తీసివేయరని బహిరంగముగా ప్రకటించవలెననీ వీరు తెలియచెప్పినారు

ఆయాడివిజన్లనుంచి మిలటరీని తొలగించవలెనే అభిప్రాయమే ప్రభుత్వమువారికి లేదనిన్నీ పయిగా యీసాలు పయిర్లనుహనూలు అంతాకూడా మిలటరీ అజమాయిషీతో ప్రభుత్వమువారు చెయించవలెననుకొంటున్నారనీ గవర్నరు రాయబారులతో చెప్పినట్లున్ను తెలుస్తూ ఉంది

పంజాబు సంక్షోభము తాలూకు బొమ్మలనుకానీ యింకా ఇతర వృత్తాంతాలను కానీ ప్రభుత్వమువారి అనుమతిలేకుండా ఇతర ప్రాంతాలకు ఇంకా పదిహేను రోజులవరకున్ను పంపరాదని పంజాబు గవర్నరు ఉత్తరువులు చేసినాడు

జందరులో హిందూబాధా నివారణ సంఘ సభ్యుడయిన స్వామీ శాంతారామ్‌ను అరెస్టుచేసినారు అందుకు హిందూ సంఘమువారు ఈరోజున హర్తాల్ చేసినారు

పింకీ-సర్‌హార్ గ్రామములో హిందూ గ్రామీణులను కాపాడినందుకు సర్దార్ కరందాస్‌ఖాన్‌ను చంపివేసిన వివరాలు ఇప్పుడు తెలియవచ్చినవి సంక్షోభ సమయములో పదముగ్గురు హిందువులు ఆయన ఇంట్లో తలదాచుకొన్నారు వారందరినీ నాల్గురోజులు ఆయన తన ఇంట్లోదాచి ఉంచి అయిదోరోజున వారిని అందరినీ సురక్షిత ప్రదేశాలకు పంపించివేసినాడు ఆహిందువులను తన ఇంట్లో దాచి ఉంచిన నాల్గురోజులలో దుండగులు మూడుపర్యాయములు ఆయన ఇంటిమీదపడ్డారు వారిని ఆయన నిరోధించకలిగినాడు అయిదోరోజున దుండగులు వచ్చి మళ్లీ ఆయన ఇంటిమీద పడ్డారు అప్పుడు వాండ్లను సర్దార్ కరందాస్‌ఖాన్ నిగ్రహించలేక పోయినాడు అతడు చచ్చిపోయేట్లుగా కాతులతో పొడిచి వేసినారు

మేవాట్ సరిహద్దున అల్లర్లు

లాహోర్, ఏప్రిల్ 1 అన్ని జిల్లాలలోనూ యే అల్లరులు లేకుండా ఉన్నట్లు వర్తమానాలు వచ్చినవి మేవాట్ సరిహద్దున తీవ్రంగా అల్లరులు జరిగినవి గాని నష్టం ఏమీలేదు

బొంబాయిలో 205 మంది అరెస్టు

బొంబాయి, ఏప్రిల్ 1 మంగళవారము నాడు మూడుచోట్ల కత్తులతో పొడవడము జరిగింది మొత్తము మీద 205 మందిని అరెస్టుచేసినారు ఒక వీధిలో నాటుబాంబును వేసినారు

రాంచీ పరిస్థితి చక్కబడింది

రాంచి, ఏప్రిల్ 1 రాంచి పరిస్థితులు చక్కపడినవి బీహారు రాష్ట్రమంత్రి అన్సారి సంక్షోభము పొగకుండా ప్రయత్నము చేస్తూ ఉన్నాడు ఈ రోజున రేషన్ దుకాణానికి రేషన్ తెచ్చుకోడానికి ఒకరు పోగా అతనిని పొడిచి చంపివేసినారు చంపినవాడు పత్తాలేకుండా పారిపోయినాడు ఈ రోజు ఉదయము ఒక అరడజన్ దుకాణాలకు నిప్పుపెట్టినారు కొలతమందిని అరెస్టుచేసినారు

బెంగళూరులో కొట్లాటలు

బెంగళూరు, ఏప్రిల్ 1 కిందటిరాత్రి వర్గసంక్షోభములో ఇద్దరు పోలీసుఅధికారులతోసహా ముగ్గురికి గాయాలు అయినవి అందులో అయిదుగురికి తీవ్రమయినగాయాలు అయినవి జట్కాబండ్లను తగలబెట్టినారు రెండుసార్లు దోచివేసినారు ఒక వర్గమువారి ఊరేగింపును రెండోవర్గమువారు నిరోధించిందువల్ల సంక్షోభము చెలరేగింది వెంటనే పోలీసు సంక్షోభాన్ని అణచివేసినారు మైసూరు కాల్బలాన్ని సంక్షుభితప్రదేశములో ఉంచినారు అమ్మనదేవరు ఊరేగింపు బెంగళూరునిటి మార్కెట్ ఎదుటికి వచ్చినప్పుడు ఆప్రాంతములో మసీదు ఉంది కాబట్టి మేళతాళాలు ఆపివేయవలసిందని ఒక వర్గమువారు కోరినారు రెండోవర్గమువారు వినలేదు అంతట కొట్లాట సాగింది ఆ కొట్లాటలో ఒక పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరుకున్ను ఇంకొక పోలీసుఇన్‌స్పెక్టరుకున్ను గాయాలు అయినవి ఆ తరువాత పోలీసుఅధికారులున్ను యింకా యితర అధికారులున్ను అక్కడికి వెళ్లి అల్లరులు ఇంకా ముదిరిపోకుండా అణచివేసినారు

బెంగళూరు నగరమంతా భయభ్రాంతము అయిపోయింది ఈనాడు ముఖ్యమయిన బజారులలో దుకాణాలు తెరవలేదు చెదురుమదురుగా అక్కడక్కడ కొట్లాటలు జరిగి బాకులతో పొడవడమున్ను జరిగింది

కావలెను

మానవద్ద ఫ్యామిలీ బ్లెండ్ టీ ప్యాకెట్లు ½ పౌను ఫ్యాకెట్లలోను, డస్టు టీలు 1, ½, ¼, ⅛ పౌనుల సైజులలోను కొనవలెనికి గౌరవ చిల్లరవర్తకులు కావలె ఫ్యామిలీ బ్లెండ్ టీ పౌను ఖరీదు రు 1 12-0 డస్టు టీ పౌను ఖరీదు రు 1-11 0 ప్రీ డెలివరీ యివ్వబడును ఏ గ్రేడులో సైజా కనీసము నికరము 60 పౌనులకు ఆర్డరు యివ్వాలి ముందు 25% సొమ్ము ఆర్డరుతో పంపవలెను మిగతా పైకము డాస్యుమెంట్లు మీద చెల్లించవచ్చును గుతువువారి వాణ్యమైన పరుపు ఒకమారి కొంటే కొస్తుంది ఏజన్సీ రిప్రజెంటేషన్ అవసరము లేదు తగిన ప్యాకింగులలో అన్ని గ్రేడులలోను విడిగా టీ దొరకును

BLUEHILLS TEA COMPANY,
Mettupalaiyam (Nilgiris)

నోటీసు

మద్రాసు హైకోర్టు ఆఫ్ జూడికేచర్

సెప్టెంబరీ, ఇన్‌సాల్వెంట్ జాబితా నెం 108 ఆఫ్ 1947

పిటీషనరు ఏ సుందరమ్మ

ఇందుమూలమున తెలియజేయునదేమనగా, పిటీషనరు భర్త అయిన లేటు ఆకెళ్ల సుబ్బారావుకు మెసర్సు ఆంధ్రయిన్సురెన్సు కంపెనీ లిమిటెడ్, మనీలీ పట్నమునుండియు, యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్, కోయంబత్తూరు నుండియు రావలసిన మొత్తము రు 6 258/-లు పిటీషనరు వసూలుచేసికొనగలుగుటకుగాను, ఆమె ఇండియన్ సక్సెషన్ ఆక్టు 872 సెక్షనుక్రింద సక్సెషన్ సర్టిఫికెట్ తనకు జారీచేయవలసినదిగా కోరుచు, పైన తెలిపిన పిటీషను దాఖలుచేయగా సదరు పిటీషను 17-4-1947 తేదీ కోర్టుకు జరుపు జడ్జిగారి యెదుట ఉదయము 10-45 గంటలకు విచారణకు వాయిదా వేయబడినది.

మద్రాసు 1-4 47 } జి చంద్రశేఖర శాస్త్రి, పిటీషనరు అడ్వొకేటు

ప్రకటన

రామదాసు సహకారశిక్షణాలయం, రాజమహేంద్రవరము

లోగడ ప్రకటించిన ప్రకారము చేనేత సహకారసంఘముల సిబ్బందికోసం, స్టోరులు, పాల సప్లయి సంఘములు మొదలైన పరస్పరేతర సహకార సంఘములు సిబ్బందికి కూడ యీ శిక్షణాలయ మందు 5-4-47 తేదినుండి 15-5-47 తేదివరకు సహకారశిక్షణ ఉచితముగా యివ్వబడును. అభ్యర్థులు వారిపేరు, తండ్రిపేరు, వయస్సు, కులము, యోగ్యతలు, అడ్రసుతో ఒక దరఖాస్తు వారు పని చేయుచున్న లేక చేయనుద్దేశించిన సహకారసంఘముల ద్వారా 8-4-47-వ తేదికి మాకు చేరునట్లు పంపవలెను

సూపరింటెండెంటు

బెనిఫిట్ ఎగ్జిబిషన్

తేనాంపేట, కాంగ్రెస్ గ్రౌండ్సు

15-4-1947 వరకు

అపూర్వ వినోదములు —

తోలుబొమ్మ బుర్రకథలు | బొమ్మలాట విల్లుపాట్య కత్తులాట మొదలైనవి

చూచి ఆనందించండి

8-4-47 గురువారము సా 6-30 గంటలకు

మధురగాన మిస్ ఎస్ ఏ సుందరం, పరివారముతో - గాత్రం

రేట్లు రు 8, 2, 1 అ 8

రిజర్వేషన్ 8 అణాలు అధికము

బుకింగు తెరవబడినది

లౌడ్‌స్పీకర్ యేర్పాట్లు గ్రీ రేడియోవారివి

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

చింతపండు నష్టపరచుటకు టెండరు

1947 మే & జూన్ మాసములలో 6,000 యింపీరియల్ మణుగుల చింతపండు నష్టపరచుటకు టెండర్లు కోరబడుచున్నవి టెండర్లను సీలుచేసి, కవరుమీద "GS/OR/53/IV" అని వ్రాసి పంపవలెను

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపవలెను మద్రాసు, పార్కు టౌన్ రైల్వే స్టేషన్ మాస్టర్ అండ్ క్యాషియర్‌వద్ద కాపీకు 1/-వంతున చెల్లించి టెండరు ఫారములు తీసికొనవచ్చును టెండరు ఫారము ఖరీదు క్రింద పంపే మణియార్డర్లు, పోస్టల్ ఆర్డర్లు యావస్తు రైల్వే స్టేషన్ మాస్టర్ అండ్ క్యాషియర్ అడ్రసుకు పంపవలెను

టెండరు ఫారమునకుగాను చెల్లించిన ఖరీదుకు స్టేషన్ మాస్టర్ అండ్ క్యాషియర్ వల్ల యివ్వబడే అఫీషియల్ రశీదును మాయించి, దిగువసంతకముదారుని ఆఫీసులో టెండరుఫారము, సరుకు సప్లయికి సంబంధించిన మరతుల నిబంధనలు పొందవచ్చును టెండరు ఫారము ఒకరిది మరియొకరికి బదిలీకానరాదు టెండరు ఫారము బదిలీ వాపసు చేయబడదు

పూర్తిచేసిన టెండర్లను తీసుకొనుఆఖరు తేదీ 21-4-47 సాయంత్రము 8 గంటలు

Madras 31-3-47 } Dy GENERAL MANAGER (Grain Shops)

నోటీసు

బళ్లారి డిస్ట్రిక్టు కోర్టు

ఓ ఎస్ 44/41

అస్తుల వేలము అమ్మకము

దిగువ సంతకముదారుచే ఆదోని యందు క్రింద తెలిపిన అస్తులు వేలములో అమ్మబడును

1 రోడ్ క్లాత్ మార్కెట్టు బిల్డింగు 15-4-47

2 ఆర్ ఎం హుసేన్ జిన్నింగ్ అండ్ ప్రెసింగ్ ఫ్యాక్టరీ (పని చేస్తున్నది) 16-4-47

3 ఇండ్లు, ఇండ్లస్థలములు, భూములు 17-4-47 నుండి 23-4-47 వరకు

అమ్మకము వరతులు దిగువ సంతకము వారునుండి తెలిసికొనవచ్చును

పి ఎస్ వైకోశ్వర అయ్యర్,
కమిషనర్ & క్లర్కు

ఘనసారచందన

240

1/

Edited Printed & Published by Sambhu Prasad at the Andhra Patrika Press, No 7 Thambu Chetty St. Madras